జమీన్‌రైతు

ESTD. 1930
Regd. No. H. NL. 18
సంపుటి: 59 సంచిక 34
26-8-1988
నెల్లూరు
శుక్రవారం
12 పేజీలు రూపాయి

స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి

ఎన్టీఆర్ మెడకు రాయలసీమ ఉచ్చు!

రాయలసీమలో చిచ్చురేగింది. తెలుగు దేశం ప్రభుత్వం తొందరపాటు నిర్ణయాలు, ఎన్టీరామారావు ఆవేశపరిపాలనా ధోరణులు రాష్ట్రంలో ఒక పెద్ద రాజకీయ అగ్నిపర్వతాన్ని కలియకెట్టే రాజకుసేటట్లు చేశాయి. హైదరాబాదు నగరానికి మంచినీళ్ళు కృష్ణ నుంచి సరఫరా చేయాలని ముఖ్యమంత్రి ఎన్. టి. రామారావు తీసుకున్న హఠాత్ నిర్ణయం, గుహలో నిద్రపోతుండిన సింహం జూలు పట్టి, తెల్పగొట్టినట్లుగా పరిణమించింది.

ఎన్టీరామారావేకాదు, రాయలసీమనాయకులుకూడా ఉన్నపాటున ఈ ఉద్యమం ఇంత ఉగ్రరూపం ధరిస్తుందని ఊహించలేదు. కానసనభలో అత్యంత పెద్దరాజకీయ సమస్యగా ప్రస్తావనకువచ్చిన అంశం కృష్ణనీళ్ళు. అసమయంలో మంత్రులు, ప్రభుత్వము ఏమాత్రం రాజనీతిజ్ఞతతో వ్యవహరించివుండినా, మెళకువగా పరిస్థితించివుండినా ఆ అంశం ప్రశ్నోత్తరాలకే, ప్రసంగాలకే పరిమితమైవుండేది. అయితే కాంగ్రెస్ ఎమ్మెల్యేలుచెప్పే ప్రతిమాటకు, ఆడిగే ప్రతి ప్రశ్నకు పెదసరంగా ప్రతిహాలంగా స్పందించారనే గ్రహ్తి ఆదేశాలు వున్న తెలుగు మంత్రులు పాపం, తమకు తెలియకుండానే తమ ప్రభుత్వాన్ని తీవ్ర మైన రాజకీయ సంక్షోభంలో పడవేశారు.

నిజానికి ప్రస్తుత పరిస్థితులలో తెలుగు దేశం ఎటువంటి రాజకీయ ప్రతిహాలకు ఉద్యమానూ ఎదుర్కొనే పరిస్థితిలోలేదు. కావునాదుపసిసిన సవాల్‌ను కోస్తాజిల్లాలలో ఎట్లా ఎదుర్కోవాలో అర్థంకానే వారు తలలు పగులగొట్టుకుంటున్నాడు. ఇప్పుడు ఎన్టీఆర్ పరిస్థితి ముందు నుయ్యి, వెనుక గొయ్యి అన్న సామెతలాగా తయారైంది. హైదరాబాదుకు కృష్ణనీళ్ళు ఇవ్వే విషయం పునరాలోచిస్తామని చెప్పే, తెలంగాణా నాయకులు గొంతుపట్టుకుంటారు; అమాటచెప్పకుండే రాయలసీమ నాయకుల క్రోధాగ్ని చల్లారేటట్లులేదు.

కాంగ్రెస్ కానసనభ్యులు ఎంతో వైపుణ్యంతో తమ ఆందోళనకు రాష్ట్రవ్యాప్త గుర్తింపు వచ్చేట్లుచేశారు. కానసనభనుండే కాక, కానసనభ గేటు ముందునుంచికూడా వీరిని ఖలవంతంగాతరలించడం; పోలీసులు వారిని చేరుంపీద ఎత్తుకపోతున్నపోటోలు దినపత్రికలలో ప్రముఖంగా ప్రకురితం కావడం రాయలసీమలో ప్రజలవ్యక్తిని విశేషంగా ఆకర్షించడమేకాక, వారిలో ఉద్రేకాలను రెచ్చగొట్టాయి.

ఆసలే సంమదిత హింసాక్షర రాజకీయాలకు రాయలసీమ ప్రసిద్ధిపోలీసులకు, కోర్టుదేసులకు భయపడే తత్వంకాదు వారిది. దానిఫలితంగానే ఎమ్మెల్యేల నిరాహారదీక్ష మూడవరోజుకూడా దేరుకోక ముందే ఆర్. టి. సి. బస్సు దహనాలు ప్రారంభమైపోయాయి. బంద్‌లు, ధర్నాలు, రిలేదీక్షలు ముమ్మరంగా మొదలైనాయి. ఆనంతపురం, కడపజిల్లాలలో పరిస్థితి ఉద్రిక్తంగా వున్నట్లుకూడా చెప్పున్నాడు. నిజానికి నిరాహారదీక్షలోవున్న నాయకులెవరూ, జిల్లాలో ఉద్యమం వివిధంగా కొనసాగాల్నో ఎటువంటి సూచనలూ ఇవ్వలేదు. కనీసం జిల్లాకేంద్రాలలో మకాం పెట్టి ఉద్యమకారులను సమీకరించే ప్రయత్నంకూడా చేయలేదు. ప్రజలనుంచే ఉద్యమంపుట్టి, ఎవరికితోచిన మేరకువాడు, స్థానిక పరిస్థితులనుబట్టి అందోళన జరిపే విధంగా వ్యవహరిస్తున్నాడు ఎమ్మెల్యేలు. దీనిఫలితంగా తెలుగుదేశం నుంచులకు ఉద్యమాన్ని విమర్శించేందుకుకాని దాని నాయకుల ఓత్తిడిపట్ల వ్యాఖ్యానించడం ద్వారా తమపప్పుది కప్పిపుచ్చుకునేందుకు కాని అవకాశం లభించలేదు.

హైదరాబాదు పృత్తాంతం

అసలు కానసనభ్యుల దీక్ష ప్రారంభమైన వెంటనే తెలుగుదేశం ప్రభుత్వం దీన్నొక రాజకీయ సమస్యగా, కాంగ్రెస్ వాదుల రభసగా చిత్రించడానికి ప్రయత్నించి విఫలమైంది. తర్వాత జరిగిన సమావేశాలు, సమాలోచనలు, కమిటీ నియామకాలుకూడా సమస్యమరింత జటిలం చేశాయేతప్ప, శాంతింపచేయలేదు. ఇందుకోసం నియమించిన కమిటీలో అన్ని ప్రాంతాల నీటిసమస్యల అధ్యయనం అనే అంశం చేర్చడం వివాదాస్పదమైంది. ఈ సందర్భంగా దీక్షలోవున్న ఎమ్మెల్యేలు అడుగుతున్న ప్రశ్నలు రాయలసీమ ప్రజలను సూటిగా ఆకర్షించాయి. రాయలసీమకు నీళ్ళివ్వడానికి మిగతాప్రాంతాల వారితో చర్చించాలనిచెప్తున్నముఖ్యమంత్రి; హైదరాబాదుకు కృష్ణ నీళ్ళిచ్చే విషయంలో రాయలసీమవారిని ఎందుకు సంప్రదించలేదన్నది పిరిప్రశ్న. ఇది వినడానికి ఎంతో సబబుగానే కన్పిస్తుంది. కమిటీలో తాము సూచించిన నిపుణులనుకూడా చేర్చడానికి ఎందుకు సందేహిస్తున్నారన్నది రెండవప్రశ్న.

మొత్తంమీద రాయలసీమ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అల్లిన ఉచ్చు, నిశ్చబ్దంగా ఎన్టీఆర్ మెడకు చుట్టుకున్నది. దీన్ని వదిలించుకోవడానికి ఆయన స్వామరస్యంగా ప్రయత్నించవచ్చుకానీ అయన స్వామరస్యంగా ప్రయత్నించవచ్చుకానీ ఎదురుదాడికి సమకట్టున్నారు. రాయలసీమకు చెందిన ఒలుగురుదేశం ఎమ్మెల్యేలు, మంత్రులు జిల్లాలకు వెళ్ళి ఉద్యమాన్ని విఫలంచేయాలని ఆదేశించారు. ఎమ్మెల్యేలు దీక్ష విరమించకుండే ధర్నాలో తమ ఎమ్మెల్యేలు దీక్షలు, ధర్నాలుచేస్తారని బెదిరిస్తున్నారు. ఇంకొక

—కొరవ 7వ పేజీలో



శుభప్రారంభం

స్వాగతం! సుస్వాగతం! ఘనస్వాగతం!

సింహపురి సుందరి సిగలో పసిడి కళాభరణం

కె. యం. సి. జ్యూయలర్స్

చిన్నబజారు (::) నెల్లూరు

ప్రారంభోత్సవ శుభసందర్భంలో

మిత్రులకు, అభిమానులకు, ఖాతాదారులకు, శ్రేయోభిలాషులకు

ఇదే మా హార్దిక స్వాగతాంజలి

సుముహూర్తం: 26-8-1988 తేది శుక్రవారం ఉదయం 9-14, నుండి 10-30 మధ్య

సమ్మకమైన, నాణ్యమైన నగల వ్యాపారంలో 25 సం॥ అనుభవం గడించి, మీ ఆదరాభిమానాలను ఆకాంక్షించే

గునుపూడి కృష్ణమోహన్‌రావు

ఫోన్స్: 7712 షాపు, 7592 ఇల్లు

ప్రతిపక్షాలు ఏకమైతే కాంగ్రెస్‌కు ప్రమాదమే!

ఇండియా టుడే ఒపీనియన్ పోల్‌లో వెల్లడైన వాస్తవాలు

'ఇండియా టుడే' అంచనా పోలింగు పరిశీలన వెలువడ్డాయి. దేశంలో రాజకీయ వాతావరణం, పార్టీల పట్ల ప్రజలలో మానసికస్థితి, అభిప్రాయాలు, అభిమానం ఎవరిపట్ల ఎంత ఎక్కువగా ఉన్నదీ అంచనా కట్టడానికి ఇండియా టుడే అన్ని వైపుల పత్రిక ప్రతినిధుల ద్వారా విస్తృతంగా సమాచారం సేకరించింది. ఎన్నికల ఫలితాలు ఎలా ఉంటాయనే విషయాలను ప్రజాభిప్రాయ సేకరణలో తమ ప్రతినిధులు ఎంత మేరకు సమర్థవంతంగా పసిగట్టగలిగారనే విషయాన్ని కూడా ఇండియా టుడే ఆంగ్ల వార పత్రిక ప్రతినిధులు పరిశీలించారు.

ఇప్పటికి వ్యక్తమవుతున్న ఎన్నికల పోకడలను బట్టి చూస్తే ఇండియా టుడే ఒపీనియన్ పోల్ అంచనాలు ఎంతవరకు సరైనవో ఇప్పటికే స్పష్టమవుతోంది. ఎన్నికల ఫలితాలు వెలువడటానికి ముందే ఇండియా టుడే ఒపీనియన్ పోల్ అంచనాలు ఎంతవరకు సరైనవో ఇప్పటికే స్పష్టమవుతోంది. ఎన్నికల ఫలితాలు వెలువడటానికి ముందే ఇండియా టుడే ఒపీనియన్ పోల్ అంచనాలు ఎంతవరకు సరైనవో ఇప్పటికే స్పష్టమవుతోంది.

* కాంగ్రెస్ పలుకుబడి క్షీణిస్తున్నా రాజీవ్ ఇమేజ్ తగ్గలేదు
* జనమోర్చా తెలియనివారే ఎక్కువ!
* ప్రధానిగా ఎన్టీఆర్ అనర్హుడని 85 శాతం మంది నిశ్చితాభిప్రాయం
* ప్రతిపక్షాలు కలిసి వుంటాయని ఏప్రాంతం ప్రజలూ నమ్మడంలేదు!

ఆరువారాల క్రితం ఇండియా టుడే ఒపీనియన్ పోల్ నిర్వహించడం జరిగింది. ఆ తరువాత ఈ ఆరువారాలలో దేశంలో కాంగ్రెస్ పార్టీ పలుకుబడి అనూహ్యంగా పడిపోయిందని ఈ మధ్యకాలంలో జరిగిన ఎన్నికలు, ఉపఎన్నికలు, అసెంబ్లీ ఎన్నికలు రుజువు చేశాయి. ఈ ఆరువారాల కాలంలో ప్రతిపక్షాలు ఐక్యమవుతున్నాయనే అభిప్రాయం ప్రజలలో బలపడుతోంది. ఈ పరిణామాలన్నీ ఇండియా టుడే ఒపీనియన్ పోల్ అంచనాలలో ప్రతిబింబించాయి.

ఇండియా టుడే మూడవ ఒపీనియన్ పోల్ ఆగస్టు 2 నుంచి 7 తేదీ వరకు నిర్వహించడం జరిగింది. దేశంలోని 200 లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలోకి వచ్చే 18 వేలా 166 మంది ఓటర్లను ఇంటర్వ్యూ చేశారు. ఈ సమాచారాన్నంతటినీ కంప్యూటర్ల ద్వారా విశ్లేషించారు. ఎన్నికల ఫలితాలు ఎలా ఉంటాయనే విషయాలను ప్రజాభిప్రాయ సేకరణలో తమ ప్రతినిధులు ఎంత మేరకు సమర్థవంతంగా పసిగట్టగలిగారనే విషయాన్ని కూడా ఇండియా టుడే ఆంగ్ల వార పత్రిక ప్రతినిధులు పరిశీలించారు. ఎన్నికల ఫలితాలు ఎలా ఉంటాయనే విషయాలను ప్రజాభిప్రాయ సేకరణలో తమ ప్రతినిధులు ఎంత మేరకు సమర్థవంతంగా పసిగట్టగలిగారనే విషయాన్ని కూడా ఇండియా టుడే ఆంగ్ల వార పత్రిక ప్రతినిధులు పరిశీలించారు.

ఇప్పటికి వ్యక్తమవుతున్న ఎన్నికల పోకడలను బట్టి చూస్తే ఇండియా టుడే ఒపీనియన్ పోల్ అంచనాలు ఎంతవరకు సరైనవో ఇప్పటికే స్పష్టమవుతోంది. ఎన్నికల ఫలితాలు వెలువడటానికి ముందే ఇండియా టుడే ఒపీనియన్ పోల్ అంచనాలు ఎంతవరకు సరైనవో ఇప్పటికే స్పష్టమవుతోంది. ఎన్నికల ఫలితాలు వెలువడటానికి ముందే ఇండియా టుడే ఒపీనియన్ పోల్ అంచనాలు ఎంతవరకు సరైనవో ఇప్పటికే స్పష్టమవుతోంది

జమీన్‌రైతు

రాయలసీమ లేచింది!

రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకంటే మేమువెనుకబడివున్నాం, కరవుకాటకాలతో అణగారిపోతున్నాం, మమ్ములను నిర్లక్ష్యంచేస్తున్నారు అని రాయలసీమవాసులు వాగ్రూపంగా ప్రకటనలు చేయడం, అందోళన జరపడంతప్ప ఇంతవరకు ప్రత్యక్షచర్యకు దిగలేదు. ఎప్పుడైతే వై. ఎస్. రాజశేఖరరెడ్డి ప్రభృత పన్నెండుమంది కాంగ్రెస్ శాసన సభ్యులు శాసనసభలో తిరగబడి, స్పీకరుచేత సస్పెండు గావింపబడి, నిరాహారదీక్ష కుపక్రమించి, అసెంబ్లీ వరండానుండికూడా గెంటబడి శాసనసభ్యుల వసతిగృహప్రాంగణంలో మొండిగా దీక్ష కొనసాగించారోఅప్పుడే రాయలసీమ యావత్తు వువ్వెత్తున లేచింది; వుద్యమాని కుపక్రమించింది.

బంద్‌లు, హర్తాళ్ళు, బస్సుల దహనాలు, రైళ్ళ రాకపోకలకు ఆటంకాలు నాలుగు జిల్లాలలో, ముఖ్యంగా కడప- కర్నూలు- అనంతపురం జిల్లాలలో వుధృతంగానే జరిగాయి; చిత్తూరు జిల్లాకూడా ఇప్పుడిప్పుడే ఆ జిల్లాల దారినపడుతున్నది. ప్రస్తుతానికి ఈ నిరసనోద్యమం ఒక్కరోజుకే పరిమితమైంది. శాసనసభ్యుల నిరాహార దీక్షలు ప్రారంభమై వారం దాటింది; అవి ఇంకాకూడా కొనసాగితే; దీక్షలో వున్న శాసనసభ్యుల ఆరోగ్యంక్షీణించి ఆందోళనకరంగా పరిణమిస్తే, రాయలసీమ యావత్తు ఒక అగ్నిగుండంగా తయారైనా ఆశ్చర్యం లేదు. అంతేకాదు, తమకు సకాలంలో తగిన సహాయం జరగకుంటే; ప్రత్యేక రాయలసీమ రాష్ట్రాన్ని కోరవలసివస్తుందనే మాటలుకూడా లీలగా వినిపిస్తున్నాయి. అందే ప్రభుత్వం శాసనసభ్యులకు నచ్చచెప్పి వెంటనే దీక్షను విరమింపజేస్తేతప్ప మరొక వేర్పాటువుద్యమానికి నాంది పల్కినదవుతుంది.

అంతకు ముందుసంగతి అటుంచి, ఆంధ్రప్రదేశ్ అవతరణానంతరం తొమ్మిదిమంది- రామారావుగారుకాక- ముఖ్యమంత్రులుగా రాజ్యంచేస్తే, అందులో ముగ్గురు రాయలసీమ నాయకులు. ఈముగ్గురిలో కూడా నీలం సంజీవరెడ్డి ఎదురులేని ముఖ్యమంత్రిగా అధికారం చెలాయించినవాడు. ఇక రాయలసీమ నాలుగుజిల్లాలకు ప్రాతినిధ్యంలేని మంత్రివర్గం ఎన్నడూలేదు. అటువంటప్పుడు రాయలసీమ అభివృద్ధిపట్ల ప్రత్యేకశ్రద్ధ ఎందుకు ప్రదర్శితంకాలేదో విచిత్రం! బహుశా ఆ ముఖ్యమంత్రులు యావత్ రాష్ట్రాన్ని దృష్టిలో వుంచుకొని విశాల హృదయంతో వ్యవహరించడం, శాసనసభలో తక్కిన రెండు ప్రాంతాల వారి బలము, మంత్రివర్గాలమీద వారి ప్రభావము ఎక్కువకావడం వారు తమప్రాంత అభివృద్ధిపట్ల పక్షపాతం వహించడానికి వీలు కల్గించలేదేమో?

ఏమైనా ఏటికేటికి వర్షాలు తగ్గిపోతూ, కొత్తకొత్త ప్రాజెక్టుల నిర్మాణం వెనుకబడుతూ, పంటలులేక త్రాగడానికి నీళ్ళులేక రాయలసీమ పరిస్థితి దయనీయంగా తయారైంది. అదీగాక కృష్ణానది అదనపు నీటిపంపకానికి సరిపోయేటట్లు పథకాలు అమలుజరుగుతున్నాయి. ప్రస్తుత ప్రాజెక్టులకే కృష్ణనీరు సరిపోదనుకుంటుంటే, జంటనగరాలకు కృష్ణనుండే మంచినీరు సరఫరాచేయగలమని ముఖ్యమంత్రి మాటిచ్చారు. ఇవన్నీ రాయలసీమ వాసులను మేలుకొల్పాయి; ఇప్పుడు వూరకుంటే రాయలసీమ శాశ్వతంగా రాళ్ళసీమేననే అభిప్రాయం దృఢపడి, తాడోపేడో తేల్చుకోడానికి తెగబడ్డారు.

ముఖ్యమంత్రి రామారావు మాటలమీద నమ్మకం లేకపోవడంవల్లనే, నీటిపంపకం విషయం సమగ్రపరిశీలనకు కమిటీ ఏర్పాటు చేయబడినా వారికి సమ్మతకరం కాలేదు. ఏమైనా రాయలసీమ శాసనసభ్యులు తమ నిరాహారదీక్షద్వారా తమ లక్ష్యాన్ని నెరవేర్చుకోగలిగారు. ఈ పరిస్థితుల్లో రాయలసీమను నిర్లక్ష్యంచేసే సాహసం ప్రభుత్వానికి వుండదు. అందువల్ల తెగేందాకాలాగకుండా, కాంగ్రెస్- ప్రతిపక్షాల నాయకుల విజ్ఞప్తిని మన్నించి దీక్ష విరమించడం బాగుంటుంది.

జమీన్‌రైతు

26-8-1938

ఏ. సి. మీద క్రమశిక్షణచర్య

ఈనెల తే 12, 13 దీలలో వెంకటగిరి యందు జరిగిన ఆంధ్రరాష్ట్రీ కాంగ్రెసు కమిటీవారు కావించిన తీర్మానములలో ఒకటి.

నెల్లూరు మునిసిపల్ ఛేర్మను ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థికి వ్యతిరేకంగా పోటీచేసిన ఏ. సి. సుబ్బారెడ్డిగారును, వీరికి ఓటు చేసిన 10 మందియు తమ పదవులకు రాజీనామా యివ్వవలెననియు, కాంగ్రెసు సంస్థలందును, స్థానిక సంస్థలందును ఏ ఎన్నిక పదవులకుగాని 3 సంగల వరకు సభ్యులుగా నుండరాదనియు తీర్మానించిరి.

మునిసిపాలిటీ ఎన్నికలు ఏ కారణం చేతనైనా 3 సం॥ పిమ్మట జరుగునెడల అంతవరకును యీ ఆంక్ష వుండును.

సౌతుబోర్డు వైస్‌ప్రెసిడెంటు టూరు

నెల్లూరు సౌతుబోర్డు వైస్‌ప్రెసిడెంటుగారగు దేగా రామిరెడ్డిగారు నిరంతరం టూరుచేసి స్కూళ్ళు ఆసుపత్రులు తనిఖీచేస్తున్నారు. వెనుక యీ పద్ధతి లేనందున పైరెండుసంస్థలు పూర్తిగా అధ్వాన్నమైపోయినవి.

పెన్నా అనకట్టవద్ద షట్టర్సు మీటింగు

పెన్నానది నెల్లూరు అనకట్టక్రింది రైతుల సమావేశము 24-8-38 తేది నెల్లూరు దక్షిణబోర్డు ఆఫీసులోవంగల్లు కోదండరామిరెడ్డిగారి అధ్యక్షత క్రింద సమావేశమై ఈ క్రింది తీర్మానములు గావించిరి.

బెజవాడ అనకట్టమీద తీసివేయబడిన తెక్కలను (Shutters) నెల్లూరు అనకట్టమీద పెట్టుటకు ఉద్దేశించియుండిన్నీ అట్లు చేయక మా హక్కును త్యజించరిస్తూ మాకు భంగ

50 ఏళ్ల క్రితం ఈ వారం

కరంగా సంగం అనకట్టవద్ద అదే షట్టర్లు పెట్టి మనఅభివృద్ధిని ప్రభుత్వం వారు ఉపేక్షించినారని యీ సభవారు అభిప్రాయపడుచూ సదరు పెన్నానదికి నెల్లూరువద్ద షట్టర్లు పెట్టువరకు నిరంతరం ఆందోళన సల్పవలయునని యీ సభవారు తీర్మానించుచున్నారు.

గూడూరు సంగతులు

ఏశయ్య కంపెని : ఓరియంటల్ కంపెనీవారు రెండు మాసాలుగా బట్వాడాలివ్వలేదు.

శెట్టి కంపెని : వాకాటిశెట్టి నేషనల్ మైకా కంపెనీలో పనివాస్తి, కూలి తక్కువ. అందరికంటే ఆడు స్త్రీకి 0-0-6, మొగపుడమునికి 0-1-0, కూలి తక్కువ. అదరు నాయంత్రం 6 గం॥కు వదిలితే అక్కడ 7-8 గంటలవుతుంది.

బాలిపర్తి కంపెని : బాలిపర్తి కృష్ణయ్యగారి యునైటెడ్ మైకా కంపెనీలోగూడ-డిటో-డిటో-డిటో.

ప్లాండస్ట్ : దీనిలోగూడ ఇదివరకు రాత్రి 7-8 గం॥ల దాకా మాలించేవ పనులు చేయించేదిగాని సర్వారెడ్డి కుమారుడి ప్రభుత్వం వచ్చిన తర్వాత సా॥ 6 గం॥లకే విడుదం.

గుబ్బి కంపెనీ

గుబ్బి నాటక సమాజం వారు 16 రోజులు కురుక్షేత్ర సంగ్రామం చేశారు నెల్లూరులో పాపం! చివర నష్టంతోనే జెండాఎత్తారు. 21 తేది వేసిన కృష్ణలీలలకు టోటల్ కలెక్షను రు 740 లట. దీనిలో నాటకకమిటీకి రు 500 లు యిచ్చి నమస్కరించారు.

"ఢంకా"

తిరుగా "ఢంకా" మాసపత్రిక ఆగస్టు ప్రథమ సంచిక మా కందింది. సంపాదకులు వెనుకటి బి. టి. నరసింహాచార్యగారే! వీరి ప్రతిభకు పూర్వపు "వినోదిని" మాసపత్రికే సాక్షి. వారన్నట్లు "ఎల్లప్పుడు జాతీయాదర్శాన్ని ఆదర్శంగా పెట్టుకొని మొగమాటములు, పాక్షిక భావములు, జంకుగొంకు లేకుండా" 'ఢంకా' నిరంతరం బజాయించి ఆంధ్రప్రజాభ్యుదయానికి పాటుబడుగాక.

జాతీయనాయకులకు సిగ్గుచేటు

ప్రతిపక్షాలంతా పదవీకాంక్షతో ఎగబడుతూ దేశాన్ని భ్రష్టుపట్టించే ప్రయత్నం చేస్తున్నాయి. ప్రతిపక్షాలవారిది అధికార దాహమేగానీ ప్రజలమీద మమకారం కాదు, దేశాభిమానం అంతకంటేకాదు. ఇటువంటివారిచే దేశాన్ని అప్పగిస్తే చేజేతులా వినాశనాన్ని కొనితెచ్చుకున్నట్లే. ఒక బహుగుణగానీ, ఒక ఎన్టీఆర్‌గానీ, ఒక అజిత్‌సింగ్‌గానీ, ఒక రామకృష్ణ హెగ్డేగానీ ఈ సువిశాల ప్రజాస్వామ్య దేశాన్ని పరిపాలించే స్థాయికి ఎదగలేదు, ఎదగలేరుకూడా. ఎన్టీఆర్ వంటి నియంతను, అహంభావిని, ఫాసిస్టును ఈ దేశానికి ప్రధాని చెయ్యడంకంటే పాకిస్తాన్‌లాగా, బాంగ్లాదేశ్‌లాగా సైనిక పాలనలో నడపడమే ఉత్తమం. చీటికిమాటికి రాజీనామాచేసే హెగ్డే ప్రధాని అయితే ఏమౌతుందో వూహించుకుంటేనే భయమేస్తుంది. నెలరోజులకొకసారి పార్లమెంటు ఎన్నికలు జరపవలసివస్తుందేమో!

ఇక సీట్ల సర్దుబాటు విషయంచూస్తే గత అసెంబ్లీ ఎన్నికలలో మాదిరిగానే రామారావు ఇతర ప్రతిపక్షాల మొగాన కొన్ని సీట్లు పడేసి మిగతావన్నీ తనకే కావాలంటాడు. రాష్ట్రంలో మార్క్సిస్టుపార్టీ మొస్తరు ఎంగిలి మెతుకులు తినే కుక్కలవలె (రామారావు భాషఅది) జాతీయ ప్రతి

జనవాణి

పక్షాలన్నీ ఎన్టీఆర్ విదిల్చే ముష్టిసీట్లకోసం గోతికాడ నక్కలలాగా కూర్చోవల్సిందే. ప్రతిపక్షాల ఐక్యత పేరుతో పార్లమెంటు సీట్లను ఎన్టీఆర్ దయాధర్మానికి వదలడంకంటే జాతీయ నాయకులకు సిగ్గుచేటైన విషయం మరొకటిలేదు. పదవీ దాహంతో ఎన్టీ రామారావు మోచేతినీళ్ళు త్రాగడంకంటే హుందాగా ప్రతిపక్షనాయకులుగా వ్యవహరించడమే తలలు పండిన జాతీయ నాయకులకు గౌరవప్రదం.

దేశానికి కావలసింది ఏదోఒక విధంగా ప్రతిపక్షాలు అధికారంలోకి రావడంకాదు. సుస్థిరమైన, అరాచకంలేని పరిపాలన. అది దేశానికివ్వగల సామర్థ్యం ఒక్కకాంగ్రెస్ పార్టీకే వుంది.

నెల్లూరు -వై. జయరామయ్య

వి. ఆర్. సాయంకళాశాల మళ్ళీ ప్రారంభించండి!

వి. ఆర్. సాయంకళాశాల మూసివేతవల్ల డిగ్రీ విద్యార్థులు ఎంతో నష్టపోతున్నారు. నానాటికీ విద్యార్థులసంఖ్య పెరుగుతుండగా కాలేజీల సంఖ్య పెంచవలసింది పోయి; పొదుపు పేరుతో వున్నకాలేజీలు కూడా మూసివెయ్యడం రాష్ట్ర ప్రభుత్వ దివాళాకోరుతనానికి నిదర్శనం. సాయం

—తరువాయి 10 వ పేజీలో

వేంకటేశ్వర ఆయుర్వేద నిలయము
చింతలూరు-533 232- తూర్పుగోదావరిజిల్లా.
స్థాపనము: 1925 ✳ వజ్రోత్సవము: 1985.
అత్యుత్తమ ఆయుర్వేదఔషధములనుప్రశస్తముగా తయారుచేయు అగ్రశ్రేణిసంస్థ.
ఆంధ్రప్రదేశ్ అన్నిముఖ్యపట్టణములలో వ్యాపారశాఖలుకలవు.
బ్రాంచి: ట్రంక్‌రోడ్, నెల్లూరు.

దాస్‌ప్రకాష్ ఐస్‌క్రీం రుచులను ఆంధ్రకు తెచ్చింది నెల్లూరు కపర్ది!

ఏనిమిది నెలల క్రితం 'ఐసోలో రేక్స్' ఉత్పత్తి పరిశ్రమను స్థాపించి, అనతి కాలంలో అందరినోటా ఐసోలో అనిపించి ఐసోలో అనిపించిన శ్రీ వై. హీరారెడ్డి, కపర్ది ఫుడ్స్ సంస్థను స్థాపించి దిప్ప్య పటంతో తయారయ్యే దాస్‌ప్రకాష్ ఐస్ క్రీములను, వసంతైన పంచదుచుల శీతల క్షీరాలను, దక్షిణ భారతంలో ఎక్కడాలేని 'కోల్డ్ కాఫీ'ని నెల్లూరీయులు చేతనేకాదు, తెలుగువారందరిచేత నిరివిరిగ త్రాగించ బోతున్నారు.

ఆదుకాయలుగా విస్తృత ప్రజలకు ఛీవ లను, యువకులకు లాభాలను చేకూర్చి పెట్టాలని ఆకాంక్ష వెలిబుచ్చారు.



అమెరికాకు...

మద్రాసు ఐఐటిలో స్వర్ణపతక గ్రహీతగా కంప్యూటర్ సైన్స్ ఎం. టెక్. లో ప్రతిష్ఠాకరంగా ఉత్తీర్ణులై, న్యూయార్కులోని స్టోనీబ్రూక్ యూని వర్సిటీలో స్కాలర్‌షిప్‌పైన పిహెచ్. డి. చేయడానికి ఇటీవల అమెరికాకు బయలుదేరి పోయిన శ్రీ పి. వేణుగోపాలరెడ్డి.

వేణుగోపాలరెడ్డి ఫారెస్టు రేంజరు, యల్లాయపాళెంవాసి శ్రీ పాలచూరు శివా రెడ్డి కుమారుడు.

ఉన్నత విద్యకు అమెరికాకు పోతున్న వేణుగోపాలరెడ్డికి మా శుభాకాంక్షలు.

సింహపురి

నెల్లూరు పట్టణానికి ఐదుమైళ్ళదూరంలో నారాయణరెడ్డిపేట వద్ద 50 లక్షల రూపా యల వ్యయంతో నిర్మింపబడిన ఈ కపర్ది ఫుడ్స్ ఫ్యాక్టరీలోని వివిధ విభాగాలకు 19 తేది జయప్రదంగా ప్రారంభోత్సవం జరి గింది. ఐస్‌క్రీం ఫ్యాక్టరీకి తిరుమల తిరు పతి దేవస్థానం పాలకవర్గ అధ్యక్షుడు శ్రీ పి. సీతారామయ్య, శీతల క్షీర, కోల్డు కాఫీ తయారీవిభాగానికి స్టేట్ బ్యాంకి తిరు పతి ప్రాంతీయ మేనేజరు శ్రీ పి. ఎల్. ఎన్. రాజు ప్రారంభోత్సవాలు జరిపారు. మద్రాసు- దాస్‌ప్రకాష్ ఐస్‌క్రీమ్స్ మేనే జింగ్ డైరెక్టరు శ్రీ రాందాస్, మద్రాసు- ఐసోలో బ్రదర్స్ మేనేజింగ్ డైరెక్టరు శ్రీకృష్ణజా సభలోపాల్గొని కపర్ది ఫుడ్స్ ఉత్పత్తి వ్యాపారాలు మూడు పూలు

కృష్ణ తెల్పుతూ, దాస్‌ప్రకాష్ ఐస్ క్రీముల ఉత్పత్తి, పంపక హక్కులను రాష్ట్రానికంతటికీ తాము పొందగలగడం సంతోషంగా వున్నదన్నారు.

సా. 6-15 కు ప్రారంభం కావలసిన ప్రారంభోత్సవసభ సూటియా క్లైవిమిషాలు ఆలస్యంగా ఆరంభమైంది. టి. టి. డి. ఛైర్మన్ వచ్చిన ఢిల్లీ విమానం నాలుగు గంటలు ఆలస్యమట; పాపం, ఆయన తిండితిప్పలుకూడా మానుకొని అగమేగాల మీద మద్రాసు నుండి నెల్లూరు చేరారు; సభ ఆలస్యానికి అదేకారణం. కపర్ది ఫుడ్స్ మేనేజిమెంటు స్వాగతించడంలో శ్రీ సీతా రామయ్యను జీల్ చేసింది; మంగళ బ్యాండు

—తరువాత 8వ పేజీలో

తొలుత సంస్థ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ వై. హీరారెడ్డి అహూతులకు స్వాగతం చెప్తూ, సంస్థ నిర్మాణంలో తమకు అందరి నుండి లభించిన సహాయ సహకారాలకు

మధుర కవి నాళం కృష్ణరావు

వాకాటి పెంచలురెడ్డి

ఆంధ్ర వాఙ్మయంలో బాల సాహిత్యా నికి ప్రముఖ స్థానంవుంది. బాలబాలికలను సన్మార్గ ప్రవర్తనులుగా చేయడానికి కవులు పద్యాలు, గేయాలు, కథలు వ్రాశారు. కొన్ని సంవత్సరాల క్రిందట ప్రాథమిక పాఠశాలల్లో సుమతి శతకం, వేమన శతకం వంటి శతక పద్యాలను విద్యార్థుల చేత కంఠస్థం చేయించేవారు.

బాల సాహిత్య రచయితల్లో మధురకవి నాళం కృష్ణారావుగారు ప్రముఖులు. ఆయన జన్మస్థానం రాజమండ్రి. సుప్రసిద్ధ కవయిత్రి కళాప్రపూర్ణ ఊటుకూరు లక్ష్మీకాంతమ్మ ఆయన కుమార్తె.

ఊటుకూరు లక్ష్మీకాంతమ్మ రచించిన "ఆంధ్ర కవయిత్రులు" అనే గ్రంథా విష్కరణకు నేను బాపట్లకు వెళ్ళిన సంద ర్భంలో కృష్ణారావుగారిని, వారి సతీమణి సుశీలమ్మను చూచేభాగ్యం కల్గింది. "గోరు ముద్దలు", "మీగడ తరగలు", "వెన్న బుడగలు", "పాలతరగలు" "తేనె చిను కులు", "దీపావళి", "వినోదం", "వెన్నెల వెలుగులు" "పాపాయి" మొద లైనవి కృష్ణారావుగారి రచనలు.

"పాలతరగలు" కావ్యంలో "అంధ బాలుడు" అనే శీర్షికలో అంధ బాలునికి రేయి, పగలు ఎట్లుంటుందో ఈ క్రింది పద్యాన్ని చూడండి.

"పగలురేయని వింతగా బలుకుచుంద్రు
పగలు రేయియు నాకొక పగిదిదోచు
నేను మేల్కొనియున్నప్పుడెల్లపగలు
నేను నిద్రించి యున్నప్పు డెల్లరేయి"

సామాన్యంగా గుడ్డివారిని కనికరించు స్వభావం ఆర్ద్ర హృదయులకు కలు గుట సహజం. కాని అంధుని ప్రార్థన గమనార్హం.

"దుర్లభంబగుదానికై దుఃఖమొంది
వెలుతురేదికి మీరు నా చిత్తశాంతి
మీకుమొక్కెద నాజోలి రాకుడయ్య
గ్రుడ్డి అయ్యును దేవునిబిడ్డగాదె"

"గోరుముద్దలు" అనేకావ్యంలో 'తల్లి'ని గురించి వ్రాసిన పద్యాలు కమనీయ మైన



స్వాతంత్ర్య దినోత్సవంనాడు ఇందిరా కాంగ్రెస్ భవనంలోని ఇందిరాగాంధీ విగ్రహానికి నేదురుమల్లి జనార్దనరెడ్డి పూలమాలవేసిన అనంతరం విగ్రహం ముందు- ఎడమనుండి వరుసగా- సోమంతు సుబ్బారెడ్డి, కె.ఎల్. నారాయణరావు, కె. వి. సుబ్బారెడ్డి, జనార్దనరెడ్డి, జె. కె. రెడ్డి, ఆనం సంజీవరెడ్డి, ఆకిమూర్తి, దొంతంశెట్టి కన్నయ్య, యూత్ కాంగ్రెసీయులు మెట్టా చంద్రశేఖరరెడ్డి, దేవూరు దేవకుమార్ రెడ్డి ప్రభృతులుకూడా చిత్రంలోవున్నారు

విద్యార్థి సంఘాలు

ఒక్క సర్వోదయలో తప్పనిస్తే టౌనులో మిగలా అన్ని కళాశాలల్లో మొన్నటి విద్యార్థిసంఘాల ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. వి. ఆర్. కాలేజి అబ్బాయిలు మాత్రం టౌనును ఎడపెడ లాడించిపారేశారు ఎప్పటిలాగే. అన్ని కాలేజీల ఎన్నికలు ఒకేరోజున జరగడం, ముందుగానే టౌనులో 144 సెక్షనువిధించి కట్టుదిట్టాలు చెయ్యడంతో గొడవలేమీ జరగలేదు.

వి. ఆర్. కాలేజి విద్యార్థిసంఘ అధ్య క్షుడుగా ఎన్. రవీంద్రరెడ్డి, ఉపాధ్య క్షుడుగా సిహెచ్. మాధవరెడ్డి, కార్య దర్శిగా ఎం. సుధీర్ రెడ్డి, ఫైన్ ఆర్ట్సు కార్యదర్శిగా టి. వెంకటరమణయ్య, గేమ్స్ కార్యదర్శిగా రవీంద్రబాబు ఎన్నికైనారు.

డి. కె. డబ్ల్యు. అమ్మాయిలు

డి. కె. ఉమన్స్ కాలేజి అమ్మాయిలు పార్టీ రహితంగా, గుట్టుగా ఎన్నికలు జరుపుకున్నారు. ప్రెసిడెంటుగా పి. సుధా రాణి, వైస్ ప్రెసిడెంటుగా పి. నాగేశ్వ రమ్మ, జాయింట్ సెక్రటరీగా కె. లలిత కుమారి, గేమ్స్ సెక్రెటరీగా కె. పద్మజ, ఫైన్ ఆర్ట్సు సెక్రెటరీగా ఎస్. ఎన్. వనజ లతలను ఎన్నుకున్నారు.

వి. ఆర్. సాయం కళాశాలలో ఎస్. ఎఫ్. ఐ. పైచేయి

వి. ఆర్. సాయం కళాశాలలో ఎస్. ఎఫ్. ఐ. విద్యార్థులు విజయం సాధించారు. ప్రెసిడెంట్ డి. పెంచలరావు, సెక్రటరీ కె. మురళీకృష్ణ, ఫైన్ఆర్ట్సు సెక్రటరీ

—తరువాత 11వ పేజీలో

Your kitchen's star performer

Vijay® MIXIE VM-86



BABU ELECTRONICS

సులభ వాయిదాలలో లభించును

KONARK T.V.





Grundig Technology
West Germany

KONARK
WASHING
MACHINE

వివరములకు ఫోన్ : 7405

M/s SOMETHING SPECIAL
Pinakini Super Market, Trunk Road, Nellore

* ఫ్రిజ్‌లు మిక్సీలు, ఎయిర్‌కూలర్లు మొ॥ వాయిదాలలో లభించును.
* వివాహాది శుభకార్యములకు వీడియో కవరేజ్ చేయబడును.

మునిసిపల్ కమీషనర్లు ఇట్లా పారిపోతున్నారేమి?

కావలి, గూడూరు మునిసిపాలిటీలకు కొత్త కమీషనర్లు నియమితులైనారు.

కావలిలో శ్రీ అశ్వత్థనారాయణ గత నెల 8 తేదీ మునిసిపల్ కమీషనర్‌గా ఛార్జి తీసుకున్నారు. ఈ నెల 11 తేదీ బదిలీ అయి, గూడూరులో ఛార్జితీసుకొన్నారు. ఒక్క నెలరోజులలోనే ఆయన కావలి అంటే భయపడిపోయాడట. తెలుగుదేశం రాజ్యంలో ప్రతికౌన్సిలరూ ఛైర్మన్‌మాదిరి పెత్తనం చేయడం మామూలు; అది ఆయనకు కొత్తకాబోలు తత్తరపడిపోయాడట. పైగా ప్రతి తెలుగునాయకుడికీ వారి వారి హోదానుబట్టి నెలమామూళ్ళు చెల్లించడమూ కావలిలో మామూలే; అందులోనూ విఫలులైనట్లున్నారు పాపం! కౌన్సిలర్లందరూ నెలరోజులు తిరిగేసరికే తమతమకారణాలతో కన్నెర్రచేయడంతో ఛైర్మన్ కలుగజేసుకొని, సిఫార్సు చేయించుకుని గూడూరుకు పారిపోయాడట. కానీ, పెనంమీదనుంచి పొయ్యిలో పడుతున్నానన్న సంగతి మరచినట్లున్నారు.

కావలికి, ఓలకలూరిపేట నుంచి శ్రీ దీనదయాళ్ బదిలీ అయివచ్చారు.

గూడూరు కమీషనర్ శ్రీ మహమ్మద్ ముస్తఫాషరీఫ్ బదిలీమీద వెళ్ళిపోయాడు. ఆయనా తనంతటతాను బదిలీ చేయించుకుని వెళ్లిపోయినట్లుంది. నిజానికి షరీఫ్‌ను స్థానిక తెలుగునాయకులు మంత్రిని అడిగి బదిలీ వేయించుకున్నారట. మధ్యలో ఒకసారి ఆయనకు విజయవాడ బదిలీ ఉత్తర్వులు వస్తే పట్టుబట్టి రద్దు చేయించుకొని వచ్చారట. అయితే షరీఫ్‌గారు ఆ 'ధనాన్ని' తిరిగి చెల్లించడంలో విఫలమై ఎదుర్కొన్నట్లున్నారు. ఎందుకొచ్చిన పీడ అనుకుని వెళ్ళిపోయారు.

మునిసిపల్ కమీషనర్లు ఇట్లా ఒకరి వెంట మరొకరుగా తరలిపోవడం వింతగా లేదా? మునిసిపాలిటీలలో తెలుగు నాయకుల జోక్యం మరీ అంత పెరిగిపోయిందా?

జిల్లావార్తలు

టీచర్ల బదిలీలు : ఒక జవాబు

గతవారం జి. ప్ర. ప. టీచర్ల బదిలీలకు సంబంధించి మేము వ్రాసినదానిలో క్రింది స్థాయిలో చేతులు తడపడంకూడా జరుగుతున్నదని చేసిన వ్యాఖ్యకు ఒక ఆకాశరామన్న జవాబు వ్రాశాడు. జవాబు క్రింద సంతకం లేదుకాబట్టే పాపం చేయి తడిపిన వ్యక్తి ఎవరైనా అక్కసుతో వ్రాశాడేమోననిపిస్తుంది.

ఆ ఆకాశరామన్న అంటాడు—చేతులు తడిసివుంటే పైవారిచేతులే తడిసివుండాలని రెండుమూడు పేర్లు వుదహరిస్తూ; హెచ్. ఆర్. ఎ. లో వుండేవారంతా వీరి (జి ప్ర ప. ఛైర్మన్) ముఠాయేకాని; దిక్కుమొక్కు లేనివారు, ముసలివారు, అంగవైకల్యురు, స్త్రీలు 870 జి. ఓ. పేరుతో దూరప్రాంతాలకు నిసరివేయబడ్డారు అంటాడు. ఈ మాటమాత్రం అక్షరాలా నిజం!

గూడూరు కంకర దొంగలు

ఎవరోకాదు; సాక్షాత్తు రైల్వేకాంట్రాక్టర్లేనట. గూడూరు మండలం, వెంకటగిరి ఫారెస్ట్ రేంజి డివిజనుకుచెందిన చెర్నూరు, కొమ్మనేటూరు, గొల్లపల్లి గ్రామాదులలో కొందరు రైల్వే కాంట్రాక్టర్లు ఎవ్వరికీ తెలియకుండా గుంటలుత్రవ్వి కంకరను బండ్లకెత్తుకపోతున్నారట. రైల్వే ట్రాక్‌లకు వాడుకుంటున్నట్లున్నారు. ఫారెస్టు అధికార్లు కూడా పట్టించుకోవడంలేదట. పైగా ఈ కంకర త్రవ్విన గుంటలలో మేతకుపోయినపశువులు పడిపోయి, ఎవరూ చూడకపోతే అక్కడే చనిపోతున్నాయంటున్నారు గ్రామస్థులు. ఈ అక్రమాన్ని అరికట్టండి.

కొడవలూరు పికెటింగ్

గిరిజనులకు ఇండ్లస్థలాలకు ఇచ్చిన భూమిని సర్వేచేసి ఎవరిస్థలం వారికి ఇవ్వవలసిందిగా కోరుతూ కమ్యూనిస్టుపార్టీ కొడవలూరుమండలం ఆఫీసువద్ద పికెటింగు జరిపింది. ఎం. ఆర్. ఓ. ఆఫీసులోకి పోకుండా రెండుగంటలసేపు నిరోధించారట. గిరిజనుల ఇండ్లస్థలాలలో ఆస్పత్రి కట్టడం అన్యాయమనికూడా వారు ఆందోళనచేశారు.

—కొరవ 10వ పేజీలో

కావలి పౌరులు కొత్త మహిళా జూనియర్ కాలేజిని సాధించారు!

కావలీయులు మరొక కొత్తకాలేజి సంపాదించుకున్నారు. ఎన్టీరామారావు ఆర్భాటంగా ప్రవేశపెట్టిన తెలుగు విద్యా విక్రయ పథకం క్రింద, కావలి తెలుగు దేశీయులు ఒక 'సహకార మహిళా జూనియర్ కాలేజీ'కి అనుమతి సంపాదించారు. శ్రీ గొట్టిపాటి కొండపనాయుడు, మునిసిపల్ ఛైర్మన్ డాక్టర్ ప్రభాకరనాయుడు తదితర స్వపక్షీయుల ఆధ్వర్యంలో నడిచే ఈ కాలేజిని జి ప్ర ప హైస్కూలు ఆవరణంలోని బి ఇ బి భవన సముదాయంలో ప్రారంభిస్తున్నారు. హైస్కూలులోని ఆరు లక్షల రూపాయల విలువైన లేబరేటరీ పరికరాలు కూడా వీరు ఉచితంగా కాజేశారు. ఆ భవనాలకు చుట్టూ ప్రహరీగోడమాత్రం వీరు కట్టారట.

మొదటగా తెలుగుమీడియంలో ఎం. పి. సి., బైపిసి, వంటి కోర్సులు ప్రారంభిస్తున్నారు. తర్వాత వృత్తివిద్యను ప్రవేశపెడతారట.

కావలిలో ఒక మహిళా కళాశాల కొరత చాలాకాలంనుంచివుంది. అది ఇన్నాళ్లకు ఈ రూపంలోనైనా తీరినందుకు అందరూ సంతోషిస్తున్నారు.

నెల్లూరులో ఇటువంటి కళాశాలలు ఒకటి కాదు, మూడు నాలుగు ప్రారంభించాల్సిన అవసరంవుంది; అయినా ఎవరూ అపనికి పూనుకోవడంలేదు.

పౌష్టికాహారం పంపిణీ

అగస్టు 15 సందర్భంగా ఛైర్మన్ శ్రీ ప్రభాకరనాయుడు, డి ఎస్ పి శ్రీ సత్యనారాయణల ఆధ్వర్యంలో తెలుగు యువత నాయకుడు శ్రీ డి. రామకృష్ణ 40 మంది పిల్లలకు పౌష్టికాహారం పంచారు.

ఐ ఎ ఎస్ కు ఎంపికైన కావలి యువకుడు

కావలి టౌనుకు చెందిన శ్రీ ఎం. రాజశేఖర్ (28) ఐ ఎ ఎస్ పరీక్షలలో 72 ర్యాంకులో ఉత్తీర్ణులైనారు. ఇటీవలే మరణించిన డాక్టర్ ఎం. జనార్దనం కుమారు

కావలి వార్తలు

డాయన. కావలి జి ప హైస్కూలు, జవహర్ భారతి కాలేజిలలో చదివి, తర్వాత బిటెక్‌పాసై ఉద్యోగం చేసుకుంటూ ప్రైవేటుగా కోచింగ్ తీసుకుని ఐ ఎ ఎస్ పరీక్షలకు హాజరైనాడట. కావలినుంచి ఐ ఎ ఎస్ కు సెలక్టయిన తొలి యువకుడితడేనని చెప్తున్నారు.

ఈ ప్రతిభావంతుడికి డి ఎస్ యు విద్యార్థులు ఒకసభపెట్టి, అభినందనలందజేశారు. మునిసిపల్ వైస్ ఛైర్మన్ శ్రీ గ్రంథి యానాదిశెట్టి అధ్యక్షించారు; శ్రీ ఓరుగంటి లక్ష్మీనారాయణ, కె. రాధాకృష్ణమూర్తి, పి. వీరారెడ్డి తదితరులు మాట్లాడారు. విద్యార్థి నాయకుడు శ్రీ డేవిడ్ వందనాలు చెప్పారు.

—కొరవ 10వ పేజీలో

• ఆయన అస్తమయం మాకెంతో బాధాకరం!



మా అభివృద్ధి కారకుడు

మాకెంతో ఆప్తుడు, ఆరాధ్యనీయుడు

అనపల్లి వెంకురెడ్డిగారు

కోవూరు

పరమపదించడం మాకెంతో

బాధాకరమైన విషయం.

ఆ మంచిమనిషికి మా హృదయపూర్వక

శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము!

మా మధ్యనుంచి నిరూపం

హఠాత్తుగా అదృశ్యమైనా

నీ చల్లని ఆశీస్సులుమాత్రం

మమ్ము వెన్నంటే వుంటాయని

మా ఆశ!

కలికి ఆదిశేషారెడ్డి

నెల్లూరు

ఖజురహో బీర్ & వైన్స్

నెల్లూరు

మ్యారేజ్ సీజన్ సందర్భముగా లేటెస్ట్ డిజైన్లలో సూటింగులు, షర్టింగులు, సఫారీస్ వచ్చివున్నవి.

రూ.200/-లకు వస్త్రములు కొనండి!
రూ.30,000/-ల బహుమతులు పొందండి!

ప్రథమ బహుమతి: హీరోహోండా మోటార్ సైకిల్
ద్వితీయ బహుమతి: కెల్వినేటర్ ఫ్రిజ్
తృతీయ బహుమతి: 20 వాల్ క్లాక్స్ (20 మెంబర్లకు)
తే.30-11-88 ది డ్రాలో విజేతలవ్వవచ్చు!

విమల్ శిల్క్ హౌస్
కాపువీధి * నెల్లూరు. ఫోన్: 5420

★ Reliance Petro Chemicals Ltd., Debentures Applications are available.

ఫోన్: 4895

"ఈ మోసగాళ్ళ వలలో చిక్కితే మాకేమి బాధ్యత లేదు"


యావన్మందికి తెలియచేయడమేమనగా

టెక్స్‌మో కంపెనీకి

మేము అధీకృత డీలర్లం. అయితే ఈ మధ్య కొందరు మోసగాళ్ళు తయారై మా జయ లక్ష్మి ట్రేడర్స్ పేరుతో నకిలీ పుస్తకములు ముద్రించి కొటేషన్స్- రసీదులు ఇచ్చినట్లు మా దృష్టికి వచ్చినది. కావున యిలాంటి నకిలీ పత్రములకు, వాటివల్లవచ్చు కష్టనష్టాలకు మేము జవాబుదారీకాదు. అందుమీదట మేము తీసుకొనబోవు సివిల్, క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురు.

జయలక్ష్మి ట్రేడర్స్
టెక్స్‌మోవారి మోటార్లు, పంపుసెట్ల డీలర్లు
నం.11 జలగంవెంగళరావు మున్సిపల్ బిల్డింగ్స్
సుబేదారుపేట రోడ్, నెల్లూరు-524 001.

BPL-TV-VCR
ఎల్లప్పుడు అత్యుత్తమం!



రిమోట్ తో మానిటర్ కలర్ టి.వి. రూ.10,598-10
VHR-1110 HQ VHS ఐ.పి.జి. రూ.13,996-70
• 8801 LAR MONITOR CTV WITH FULL REMOTE Rs.11,751-80
• 8061 LT CONVENTIONAL CTV WITHOUT REMOTE Rs.9,738-20

SAINATHAN & Co. NELLORE Phone: 5078

నెల్లూరు ముచ్చట్లు

విమర్శకుడు

సద్దుమణిగిన బ్యాంకు అవిశ్వాసం రభస

హైకోర్టు ఆదేశాల ఫలితంగా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు అవిశ్వాస తీర్మానం రభస ప్రస్తుతానికి సద్దుమణిగింది. కోర్టు ఆదేశాలకు ఎవరికితోచిన రీతిలో వారు వ్యాఖ్యానాలు చేసుకొని సంతృప్తిపడుతున్నారు.

చంద్రమోహనరెడ్డిచెప్పడం- ప్రభుత్వ చర్య సమంజసం కాదని కోర్టు వ్యాఖ్యానించిందని; ప్రభుత్వ వాదన విన్నతర్వాత నిర్ణయం ప్రకటిస్తుందని, అందువల్ల తాను మరొక ఏడాదిపాటు పదవిలో కొనసాగడం తథ్యమని అంటున్నాడు.

వివేకానందరెడ్డి అవిశ్వాస తీర్మానానికి ప్రభుత్వస్టేపోయి, పరోక్షంగా కోర్టు స్టే లభించిందని చెప్తున్నాడు.

చంద్రమోహనరెడ్డి తన డైరెక్టర్లను విహారయాత్ర నుంచి వెనక్కు పిలిపించి వేశాడు. అవిశ్వాసతీర్మానం ఏమైపోయినా రామేశ్వరం, గోవా, కొల్హాపూర్, ఊటీ, బెంగుళూరు, బృందావన్ గార్డెన్స్, హాలేబీడు, బేలూరుమఠం, కన్యాకుమారి వంటి ఉత్తర, దక్షిణ విహారక్షేత్రాలన్నీ తిరిగి వచ్చారట. అదృష్టవంతులు.

నెల్లూరు మునిసిపాలిటీని కాంట్రాక్టర్లకు అమ్మేశారా

ఈ ప్రశ్న కొంచెం అతిగానే కన్పించవచ్చుగాని, మునిసిపాలిటీలో జరుగుతున్న తీరుచూస్తే అమాత్రం గట్టిగాఅడగడంలో తప్పులేదన్పిస్తూంది. టౌన్‌లో లక్షలాది రూపాయల ఖర్చుతో వేస్తున్న రోడ్లు చూడండి- కాంట్రాక్టర్లెంత బరితెగించిపోయింది చెప్పకనే అర్థమౌతుంది.

ఉన్న ఎస్టిమేషన్లనే తుంగలోతొక్కి టాక్‌మాలిష్ పనులుచేసి బిల్లులు చేసుకునే ఈ కాంట్రాక్టర్లకు, ఎస్టిమేషన్‌కంటే ఐదు శాతం అధికరేట్లు ఇవ్వాలని ఇంజనీర్లు ప్రతిపాదించారట. మొన్న 22 తేదీ కౌన్సిల్ సమావేశంలో ఈవిషయం ప్రస్తావనకు వచ్చినప్పుడు సి పి ఎం కౌన్సిలర్ ఇది నిలువుదోపిడీ అని గొంతు చించుకుని అరిచినా, తెలుగుదేశం కౌన్సిలర్ శ్రీ కరశ్చంద్రబాబుతోసహా ఆరుగురు కౌన్సిలర్లు వాకౌట్ చేసినా ఏమాత్రం లెక్క చేయక ఆ ప్రతిపాదనను ఆమోదించేశారు కాంట్రాక్టర్లు తెలుగుదేశం కౌన్సిలర్లతోపాటు, కాంగ్రెసీయులనుకూడా లోరున కొనుగోలు చేసినట్లున్నారు- ఇంత జరుగుతున్నా వారు నోరెత్తి మాట్లాడలేదు.

కాంట్రాక్టర్లు సిండికేట్‌గా ఏర్పడి, టెండర్ల సమయంలో రాజీచేసుకుని అధికధరానికి టెండరువేస్తున్నారని; దాన్ని తిరస్కరిస్తే రీ టెండర్లకు నాలుగునెల కాలయాపన జరగడమేకాక, మళ్ళీ అదే తంతు జరుగుతున్నదని, అందువల్ల పీటిని ఆమోదించినా బిల్లుల సమయంలో కోత కోస్తామని ఇందులో అవినీతి ఏమీలేదని ఛేర్మన్ పఠాన శ్రీ పత్తి రవీంద్రబాబు మాకు వివరణ ఇచ్చారు. చూద్దాం!

జి. ప. సమావేశం

నెల్లూరు జిల్లాప్రజాపరిషత్ సమావేశం 18 తేది జరిగింది. తెలుగుదేశం వారులందరి వలెనే ఛేర్మన్ శ్రీ దేగా నారసింహారెడ్డికూడా 'జమీందారీ తు' ను సమావేశానికి నిర్వహించాడు. సమావేశంలో తను అనుచర్చ ప్రవర్తనను, ప్రేలాపనలను వున్నది వున్నట్లు ప్రచురిస్తున్నారని కక్షగాటోఉ. ఏనపత్రికా విలేఖరులైతే తనకు నచ్చిన విషయాలే వ్రాస్తారని వారిఉ. జి.ప్ర.ప. సమావేశానికి రానివ్వకుండా చేసినంత మాత్రాన 'జమీందారీ తు'కు జరిగే నష్టమేమీ లేదు; పైగాదుల కుత్సితబుద్ధి బయట పడుతుంది. అంతే!

ఈసమావేశంలో మర్రిపాడు మండలాధ్యక్షుడు శ్రీ ఎం. వి. నారాయణరెడ్డి ఛేర్మనాడులను ప్రశ్నాపరంపరలో ముంచెత్తినట్లున్నాడు. ఛేర్మన్‌గారు అజెండా తదితర విషయాలలో తాను చేసింది తప్పేనని ఒప్పుకొని చెంపలేసుకున్నారట. ఈ పీఠంతా ఎందుకనుకున్నాడేమో, తనకు అర్థంటుపని వుందనిచెప్పి అర్థాంతరంగాలేచి వెళ్ళిపోయాడట. ఉపాధ్యక్షులుకూడా రాకపోయేసరికి, కాంగ్రెసు ఎమ్మెల్యే శ్రీ కె. వి. సుబ్బారెడ్డి తాత్కాలిక అధ్యక్షుడైపోయాడు.

అడిగిన ప్రశ్నలన్నింటికీ ఒకటే జవాబు— నిధులు లేవు అని!

మాజీమంత్రి శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కావలి ఎమ్మెల్యే శ్రీ కలికి యానాదిరెడ్డి వరుసగా నాలుగు సమావేశాలకు రాకపోవడంతో వారి సభ్యత్వం రద్దయిపోయిందట. జిల్లాపరిషత్ మీటింగులకుకూడా రావడానికి తీరికలేనంత ప్రజాసేవ ఏమిచేస్తున్నారో మరి, వారిద్దరు!

ఇందిరమ్మ రథం

పిసిసి సంయుక్త కార్యదర్శి శ్రీ వి


—కొరవ 7వ పేజీలో

ఇంటిస్థలం అమ్మబడును
నెల్లూరు ఆర్.టి.సి. బస్టాండు వద్ద
కోథండ నగర్‌లో
వివరాలకు :
లక్ష్మి ఘీ స్టోర్స్
16/262 ట్రంకురోడ్డు
రాయాజివీధి కార్నరు
నెల్లూరు

Thank you St· Judge
May the sacred Heart of Jesus be adored, glorified, loved and preserved throughout the world now and forever sacred Heart of Jesus pray for St. Jude, worker of miracles, pray for us. St. Jude, helper of the hopeless pray for us.
Say this prayer nine times a day. By the eighth day your prayers will be answered.
Say it for nine days publish this Novena when favour is granted.
K. J.
CA 1565.

ఎంట్రెన్సులో ర్యాంక్ రాకున్నా -
10వ తరగతి పాసైవుంటే చాలు పాలిటెక్నిక్ కోర్సు
Diploma in Mechanical (T) Engineering చదవవచ్చు
వయసుతో నిమిత్తంలేదు. ఎంట్రెన్సు పరీక్షలేదు మెరిట్ మార్కులు అవసరం లేదు. పని అనుభవం అవసరంలేదు. Send Rs. 20/- for Prospectus & Application form by M. O.
Sree Bhavani Institute of Poly-Technic,
Sree Bhavani I. T. I. Compound
Ranganayakula pet, Nellore.

వోల్టాస్ రిఫ్రిజిరేటర్
అన్నింటికన్నా మేలైనదే కావాలనుకుంటే.



మరే యితర రిఫ్రిజిరేటర్ తోనూ పోల్చలేని లాభాలు.
* 100% పోలియూరేతేన్ ఫోమ్ ఇన్సులేషన్
* నిలిచే ఫినిష్ కోసం, పౌడర్ పెయింటింగ్
* విరగని ఏ బీ ఎస్ క్యాబినెట్ మరియు డోర్ లైనర్లు
* క్రిందికి పైకి అమర్చుకునే వీలుగల బాటిల్ మరియు క్యాబినెట్ షెల్ఫులు
* పూర్తి తీరులోగల ఆటోమేటిక్ డీఫ్రాస్టింగ్.

దొరికే చోటు:
రెడ్డి & రెడ్డి
ట్రంకురోడ్డు, నెల్లూరు ఫోన్: 3666

రాయలసీమ

(మొదటి పేజీ తరువాయి)

ప్రక్క పోలీసు బలగాలను పెద్దయెత్తున ఆజిల్లాలలో మోహరిస్తున్నారు. ఉద్యమాన్ని నిరంకుశత్వంతో అణచివేయవచ్చునని ఆయన భావిస్తున్నట్లుంది.

ఈ పరిస్థితుల్లో ఆరవ్వ దీక్షలోవున్న ఎమ్మెల్యేలను శాంతపరిచి, నీటిసమస్యపై స్పష్టమైన హామీలనివ్వ అలోచన ఎన్టీఆర్ వైపునుంచి రావడంలేదు. ఎప్పటి నుంచో వున్న శ్రీశైలంకాలువ, తెలుగుగంగ వంటి పథకాలను చెప్పుకోదగిన స్థాయిలో నిధుల కేటాయింపు చేసినా, పరిస్థితిలో కొంత మార్పువస్తుంది. ఆయన అటువేయ

నంలేదు. ప్రతిపక్షాల ఫ్రంట్ ఛేర్మన్‌గా జాతీయ రాజకీయాలకు ఎదిగిన పరిస్థితిలో ఈ ఉద్యమం తన నుండి శ్రీయ నాయకుల ముందు చులకన చేస్తున్నదనే ఆగ్రహంతో ఎన్టీఆర్ వివేకంతప్పి, అలోచన మరిచి వ్యవహరిస్తున్నాడా అనిపిస్తున్నది.

దీనిఫలితంగానే ఈ ఉద్యమ ఉధృతిని పదలిందుకోవడానికి ప్రయత్నించేకొద్దీ, అది ఆయన మెడకు మరింత బలంగా బిగుసుకు పోతున్నది. డాక్టర్ వై. ఎస్. రాజశేఖర రెడ్డి, శ్రీ ఎం. వి. మైసూరా రెడ్డి ప్రభృతి ఎమ్మెల్యేలు తమ అందోళనపట్ల ప్రభుత్వం ప్రదర్శిస్తున్న నిర్లక్ష్యానికి నిరసనగా నీళ్ళసమస్యతోపాటు ఆరుసూత్రాల పథకం అమలువంటి ఇతర సమస్యలను కూడా ఉద్యమ కోర్కెల జాబితాలో చేరుస్తామని హెచ్చరించారు. ఆపీలు పు రాయలసీమ పట్టణాలు, పల్లెలలో దావానలంవలె వ్యాపిస్తూంది. రాయలసీమ ఉద్యమాలకోసం ఏర్పడి, అవకాశంకోసం సంవత్సరాలతరబడి ఎదురు చూస్తుండిన పలుసంస్థలు, సంఘాలు తక్షణం కార్యరంగంలోకి దూకాయి. ఫలితంగా రాయలసీమ నాలుగుజిల్లాలు, ప్రధానంగా కడప, అనంతపురాలు ప్రేలనున్న అగ్నిపర్వతంవలె వున్నాయి. ఈ పరిస్థితులలో ఎమ్మెల్యేల దీక్ష మరికొంతకాలం కొనసాగి, వారి ఆరోగ్యంపట్ల అనుమానాలు వ్యాపిస్తే

భూకంపం బీభత్సం

భూమిమీద పాపభారం మోయలేకపోయిందో ఏమో, 21 తేది వేకువన బీహార్ ప్రాంతంలో భూమాత ప్రద్దలై వందలాది నిండు ప్రాణాలను తనలో కలిపివేసుకున్నది. హిమాలయ పర్వత శ్రేణులలో పుట్టిన భూకంపం బీహార్, నేపాల్ ప్రాంతాలలో కొన్నివేల చదరపు కిలోమీటర్ల ప్రాంతాన్ని అతలాకుతలంచేసింది. 40 సెకండ్ల కంపనకు నాలుగైదంతస్తుల భవనాలు కూడా కుప్పకూలిపోయాయి. మృతులసంఖ్య వెయ్యివరకు వుంటుందని అంచనా.

మాత్రం రాయలసీమలో ప్రజాఉద్యమం ఉప్పెనలాగా లేస్తుందని అందరి భయం.

ఐదేళ్ళ నుండి ఉద్యోగావకాశాలులేక, కరువు కాటకాలతో పనిపాటలు లేక ఆర్థికంగా చితికిపోయివున్న మధ్యతరగతి యువకులు, విద్యార్థులు, ప్రభుత్వం అణచివేతకు గురౌతున్న వ్యాపారులు ఈ ఉద్యమానికి మద్దతు ప్రకటిస్తే పరిస్థితి అదుపు తప్పి పోవడం ఖాయం. అందువల్లే ఎన్టీ రామారావు ఎమ్మెల్యేలు మంత్రులను వారివారి జిల్లాలకువెళ్లి దీన్ని ప్రతిఘటించమని అదేశించారు. కానీ ఇప్పట్లో ఏ ఎమ్మెల్యేకూడా అంత సాహసం చేయడానికి సిద్ధంగాలేరు. ఈ ఐదేళ్ళలో నిధుల కొరతవల్ల తమ నియోజకవర్గాలలో పీసమెత్తుపని చేయించలేకపోయామని; ఇప్పుడు ప్రజల దగ్గరకుపోతే తమకు పరాభవం తప్పదని వీరు తలపోస్తున్నారు. అందువల్లే ఎన్టీఆర్ ఎంత గట్టిగా చెప్పినా వీరు రాజధాని వదలలేదు. పైగా, ఈ ఏడాది రుతుపవనాలు అనుకూలించి వర్షాలు బాగా పడ్డాయి కాబట్టి, రాయలసీమలో అందరూ సేద్యం పనుల్లో నిమగ్నమౌలారేతప్ప, ఉద్యమం విషయం పట్టించుకోరని ఎన్టీఆర్ కు ధైర్యం సూచిస్తున్నారు.

ఇంకొకప్రక్క రాష్ట్ర కాంగ్రెస్‌లో రాజశేఖరరెడ్డాదుల ఈ నిర్ణయం వివాదాస్పదంగా పరిణమించింది. వీరు నిరాహార దీక్షకు పూనుకునేముందు పిసిసి అనుమతి తీసుకోకపోవడమేమిటని, పిసిసి అధ్యక్షులు శ్రీ జలగం వెంగళరావు వారిని పరామర్శించడానికి స్వయం ఎమ్మెల్యేల క్వార్టర్సుకు వస్తే తమకు పట్టనట్లు ప్రవర్తించారు. రాష్ట్ర కాంగ్రెస్‌లో తన ప్రాబల్యాన్ని రాజీవ్‌గాంధీ గుర్తింపుకు తెచ్చేందుకు వారి దీక్షలను ఒక అవకాశంగా వాడుకొంటున్నారు.

★

నెల్లూరుముచ్చట్లు

(6వ పేజీ తరువాయి)

హనుమంతరావు సారథ్యంలో 'ఇందిరమ్మ రథం' 20 తేది నుంచి నెల్లూరు జిల్లా పర్యటన ప్రారంభిస్తున్నది. 29 తేది తడ, సూళ్లూరుపేట, వెంకటగిరి; 30 రాపూరు, గూడూరు; 31 కోట, వాకాడు వగైరాలు; సెప్టెంబరు 1తేది మనుబోలు, ముత్తుకూరు, 2 తేది కోవూరు, ఆత్మకూరు; 3 తేది వింజమూరు, కావలి. ఈ మధ్యలో పచ్చే దారాపు వందగ్రామాలలో రథం ఆగుతుంది.

నెల్లూరు దీక్షలు

రాయలసీమ సమస్యపై డాక్టర్ వై. ఎస్. రాజశేఖరరెడ్డాదులు చేస్తున్న నిరాహార దీక్షలకు మద్దతుగా 25 తేది నెల్లూరు టౌనులో ఎన్.ఎస్.యు.ఐ. కార్యకర్తలు రిలే దీక్షలు చేశారు.

శీనయ్య ప్రశ్నలు

నెల్లూరు జిల్లాలో, కోట ప్రాంతంలోని అభివృద్ధి కార్యక్రమాల గురించి తాను శాసన సభలో వేసిన ప్రశ్నోత్తరాల వివరాలు చాలానే పంపారు. మాజీ మంత్రి శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి. ఈ వారం స్థలాభావం. పైవారం ముచ్చటించుకుందాం!

స్వాతంత్ర్యయోధుడా?

జిల్లా స్వాతంత్ర్యయోధుల సంఘానికి శ్రీ కె. ఎల్. నారాయణరావుగారే మరలా అధ్యక్షుడుగా ఎన్నుకోబడినారు.

కార్యదర్శులిద్దరిలో ఒకరు శ్రీ పి. రమణారెడ్డి అన్నారు. ఈయన ప్రభుత్వ భరణం పొందుతున్నారని తెలుసు. కాని ఆయన స్వాతంత్ర్యయోధుల జాబితాలోకి వచ్చారాఅని ఒక సందేహం. ఈ అనుమానం నిరాధారమైనదంటారా?

నారాయణరావుగారూ! దొంగ సర్టిఫికేట్లతో, లంచాలతో, నకిలీయోధులు కొందరు పెన్షను పొందుతున్నారని వినికిడి. అటువంటివారిని అరికట్టడం మీ సంఘం ధర్మంకాదా?

నీటిమట్టం

సోమశిల రిజర్వాయరు (22 తేది)	7.74 టి. ఎం. సి.
కనిగిరి రిజర్వాయరు	16.9 అ.
నెల్లూరు చెరువు	14.4 అ.
సర్వేపల్లి	2.2 అ.

నెల్లూరు బజారు

మొలగొలుకు	పుట్టి	2800.00
ఐ. ఆర్. 20		2000.00
2608 (సన్నాలు)		1800.00

★

Phone : 3372

కమ్మని రుచికి, సువాసనకు...

విజయ వక్కపొడి

కి సాటి మరొకటిలేదు ★

విజయ వక్కపొడి

ట్రంకురోడ్డు : : నెల్లూరు

స్కూలు, కాలేజీ మరియు కోచింగ్

విద్యార్థినులకు హాస్టల్

నెల్లూరు టౌను సెంటర్-అన్నికాలేజీలకు, కోచింగ్ సెంటర్లకు అందుబాటులోవున్నంత దూరంలో-హాస్టల్ వసతికి తోడు ఇంగ్లీషు, తెలుగు గ్రామర్ బోధన, మంచి చదువు-సరైన నడవడికలకు, తల్లిదండ్రులతో సమానమైన భాధ్యత, అదనపు సౌకర్యాలతో మీ ఇంటిని మరిపించే హాస్టల్.

వార్డెన్-జి. విమల

జ్యోతి విమెన్స్ హాస్టల్

16-2905 జవహర్‌లాల్ రోడ్

4 టౌను పోలీస్‌స్టేషను ఎదురుగా

వి.ఆర్. కాలేజి సెంటర్, నెల్లూరు-3

'ఒలింపిక్స్' సందర్భంలో

గొప్ప తగ్గింపుధరతో

ONIDA



సేల్స్ & సర్విస్

సాయినాథ్ & కో.,

ట్రంకురోడ్ - నెల్లూరు. ఫోను : 5078

సుగుణ

స్త్రీ సోదరీమణుల కోరికకు, ఆరోగ్య స్థలముకు

సుగుణా

మోటార్ల పంపుసెట్లు ఉపయోగించండి

M/s. మూర్తి ఇంజనీరింగ్ కం.

సుబేదారుపేట రోడ్డు - నెల్లూరు-1

Phones: 5189, Res: 5152

నెల్లూరు ప్రి॥ ము॥ కోర్టులో

OP 86/88

పి. అనుసూయమ్మ -పిటిషనరు

Vs.

Nil. -రెస్పాండెంటు

పై నంబరున పిటిషనరు చనిపోయిన దశరథరామిరెడ్డి ఎస్టేటు గురించి రావలసిన బాకీలను రాబట్టుకొనుటకు గాను, వారసు సర్టిఫికేటు ఇవ్వమని కోరి పిటిషను దాఖలు చేయగా సదరు పిటీషనులో జనరలు నోటీసు నిమిత్తము వాయిదా 9-9-1988 కి వేయబడినది. ఆరోజు కోర్టుకు పగలు 10గం॥లకు హాజరయి మీ అభ్యంతరములు తెలుపుకోవలయును లేనిచో మీ పరోక్షములో తీర్మానించబడును.

-యం. మల్లికార్జునరావు
అడ్వొకేట్ తరపు పిటీషనర్

మెట్ట పొలం అమ్మబడును

నెల్లూరుకు 20 మైళ్ళలో మనుబోలు రైల్వేస్టేషనుకు దగ్గర్లో, మడమనూరులో సుమారు 100ఎకరాలు మెట్ట భూమి విడివిడిగా గాని మొత్తంగా గాని పిల్లర్ పాయింట్ పడే పొలం అమ్మబడును.

వివరాలకు

వి. రామలింగబాబురెడ్డి

మడమనూరు పోస్టు వయా మనుబోలు

నెల్లూరు జిల్లా

లారీ వేలం

అకులూరు రాములు S/O. అకులూరు వరదరాజులురెడ్డి, జామీనుదారు: పశికుంట్ల రాధాకృష్ణయ్య S/O. పశికుంట్ల బాలవెంకయ్య 2/202, గాంధీవీధి నవాబుపేట, నెల్లూరు-2 హైర పర్చేస్ క్రింద ఎ.ఎ.ఎస్. 4147 లారీని అరుమానము పెట్టియుండి మాకు కట్టవలసిన బాకీలు కట్టనందున సదరు లారీని మేము స్వాధీనము చేసుకొనియున్నాము. సదరు బాకీని రాబట్టుకొనుటకుగాను సదరు లారీని తేది 10-9-88 సాయంత్రం 4 గం॥కు శ్రీ వాసవి బస్ ఫ్యాక్టరీ ఆవరణములో వేలం వేయుచున్నాము. పాటలో పాల్గొన దలచినవారు సదరు లారీని పై స్థలములో తేది 25-8-88 నుండి 9-9-88 వరకు ఉదయం 10 గం॥ నుండి సాయంత్రం 5 గం॥ వరకు చూడవచ్చును. పై తేదీన పాటలో పాల్గొనదలచినవారు రు. 1000/- అక్షరములా ఒక వెయ్యి రూపాయలుమాత్రం డిపాజిట్ చేసి పాల్గొనవచ్చును. పాటలో ఎక్కువపాటిన వారికి సదరు లారీని అప్పుడే స్వాధీనం చేయబడును. మిగిలినవారికి డిపాజిట్ పైకము వెంటనే వాపస్ చేయబడును ఈ నిబంధనలకులోబడి, పాట పాడువచ్చును. మేము పెట్టబోయే నిబంధనలకు లోబడి పాటలో పాల్గొనవలయును.

లక్ష్మి ఫైనాన్స్ కార్పొరేషన్

నెల్లూరు తేది 24-8-88

కోరా కోచింగ్ సెంటర్ వుండిన

బిల్డింగ్ బాడుగకు

నెల్లూరుటౌను ఆచారివీధి

డోర్ నం. 23/1481

3000 చ.అ. విస్తీర్ణంగల

బిల్డింగ్ బాడుగకు ఇవ్వబడును.

వివరములకు : అదే ఇంట్లో

ఫోను 6606.

శివారెడ్డి పద్యాలు

అమెరికా రైతు సారధి

ఈ అమెరికా రైతు ఆరోజుల్లో
ఇక్కడికి వచ్చి నాకు ప్రతిదిలెయను
సీవుకేసరిగా నీకు నిర్యాణమ్ము
సమస్తరింకొలేటు రావుదెబ్బ!

అంత లోకసగవనై నమ్మదియ్యన్ను
దూరమైయ్యి నీవు చేసినది
చూడదారావస్తే చూడాలనివుంది
ఏమిగుఐనది అంత భాగ్యమాంటు!

లేగుంటపాడు

స్వాతంత్ర్యజండా

ఆ గ్రామమునకు స్వాతంత్ర్యజండాను
నైకిముగురవేసి ప్రస్ఫుటించు
ఇల్లయి, యింతకంటె భాగ్యమేదేలేదు
ఏమిగుఐనది యింతఇల్ల స్వర్గం!

ఆచార్య మద్దూరు

అందినవారు ఆయు అన్యాయ పదలేక
పెద్ద పెద్దా దారి పెట్టెకిని,
వృద్ధులంటూనన్ని, మద్దూరు! గుంటూరు
యిక్కడుండ పెద్దరిక్కు ప్రాబ్లమ్!

కాటంరెడ్డి స్వరూప

అందరుండగుల్లో అమ్మాయి సౌభాగ్య
దశ స్వరూపకన్న, పదువన్న,
విశాలమైనరూపు పిందుమహాభాగ్యమ్ము
విదురెప్పుడు ఆకాశ వెల్లునుకూ!

ప్రేంటు

రామారావుగారిల్లో రాజరాజు అధికార
దాహమెక్కువైంది దానికోరు
ప్రేంటు యిరోకసంటు పరవమ్మురపూరలోనె
తప్పలేదు బయట చెప్పగాదు!

ఎప్పటికైనా యీ కవి
చెప్పే హితవాక్యమే క్షేమము, లేదా
తప్పులుచెప్పితే, కాంగ్రెసు
ఎప్పుడుజల్లినా దానికెసురెట్టావు!

టీపీలో రాధాకృష్ణులు

రాధాకృష్ణులు స్మరణము
మోహనాహనిలో కవిది ముందిలేల్చి, నో
మాదిరి హితము కృష్ణుడు
రాధ యువతరములకు ఆకాంక్షనము సమల్లా

బృందావనములో కృష్ణుడు
ఓందులేస్తుంటె చిలిపిని గోపికల్
మందిలుమందలు, బ్రహ్మ
నంద మింతకంటెకలదె నన్నడిగినలో!

పినాకినీ తీరం

(3వ పేజీ తరువాయి)

మరు పెద్దవాళ్ల సంపాయించిపెట్టిన ఆస్తులను ఎట్లా పరోక్షకర్యులలా కరిగించివేసుకొంటుందినారో ఇప్పటంత ఎక్కువగాకష్టపరుతున్నారు. పూరకరూపులన్నా ఎనిమిదిలలాకు సరిపోయేంత పోసదేస్తున్నారు. కాంట్రాక్టులు, హోటళ్ళు, రియల్ ఎస్టేటు వ్యాపారాలు, చిత్రనిర్మాణాలు, పరిశ్రమలు, చదువులు పున్న తరోత్మాగాలు ఒక్క చే మిది అన్ని రంగాలలో ముందరుగుగా పోటాపోటీగా పడుగులు తీస్తున్నారు; దనాఢ్యరలో ఎవరి బదువుఎంతో, ఎవరిఎద్దు ఎంతో తెలిసికోలేనంతగా ఎదిగిపోతున్నారు. పాతవాళ్ళేకాదు, ఈ పడుగు పంటెంలో కొత్తవాళ్ళు సమవృద్ధిలుగా సరిదా గుతున్నారు. ఇదినుండి పుత్రరేతులతో దూరప్రదేశాలకుపోయి స్వయంకృషితో, స్వయంప్రతిభతో నిక్షిప్తంగా పున్న తస్థితివచ్చి పలాకాలుగా ఒక్కరోజు తడుక్కున మెరుస్తున్నారు. పాతఅప్రభవను తుడిచేసుకోవడమేకాదు, కొత్తదర్శకను సృష్టిస్తున్నారు.

మొన్న శ్రీ వై. పీరారెడ్డి నెలకొల్పిన కపర్ది వుర్స ప్రారంభోత్సవ సభకు పోయివచ్చిన నా మనసులో ఈ పాత కొత్త దృశ్యాలు మెదిలాయి. ఆ అనుభవాన్ని చూడటి అదరసంపనే ఈ వాణిసమాటలు. పొరక చదువుదనం, నేటి వైవిధ్యం, దిగన్వత నిరాడంబరత, శాలాసుగుణమైన వ్యాపార మెళకువలు, ప్రొత్సిహం... వీటన్నిటి సమ్మేళన సమగ్ర స్వరూపమే పీరారెడ్డి. ఈనాడు జిల్లాలో మనకు సంపదలనిమంది పీరారెడ్లు ఎదురవు రారు. కుల మత అంతస్తులకు అతీతంగా అటువంటి యువకులను చూడినపుడు పరమానందం కలుగుతుంది. జంగాదానికి రాని అన్నట్లు, సంపన్నతకు ప్రజోపకార తత్వం తోడైతే స్వర్గంలా వుంటుంది.

దోపిడీదారులు

తెలుగు దొరాలు, తెలుగు దోపిడిదారం ఎక్కువగానేవుంది.ఎక్కువేమిటి అది, కార అనధికార్లలో అది విర్వెనవిడి అయిపోయింది. భయము భక్తి, జంకుగొంకు, లజ్జగిజ్జ, మొగమాటం గిగమాటం ఏమీ లేదు... సిగమారిన తనం దినమొంతో పెద్దల్లో దించులేస్తుంది.

ఎవరినెవర్పతం ఎన్నవిస్కరవు పెట్టడం నెల్లూరులో పదవిలోవున్న తనఅల్లుని అందజూరుకొని, ఆతనిపేరు చెప్పుకొని చిన్న కంట్రాక్టరుగావుండిన ఒకరెడ్డిగారు పెద్దకరెడ్డరు'గా డబ్బు జోరుగా జవురుతున్నాడనిగోలగావుంది.ఒక్కడిపార్టు మెంటని లేదు, ఒక్క అధికారిఅనిలేదు. అన్నికాల లను అందరు అధికార్లను జంగలవలె తగులుకొంటున్నాడట; నయానబేయకుంటే దెదిరించి అదుగుతున్నాడట; నేడుగా ముఖ్యమంత్రిదెపానిని బెదిరిస్తున్నాడట; పనులు చేసిపెడతానని దండకాలు జడుపుతున్నాడట. సీతని యమాలు వదిలేసిన ఒక పెద్ద మంత్రి కూడా ఇంత పీడింపుగా వేధింపుగా వుండదంట న్నాడు. ఇతని జబర్దస్తీకి అందరూ విస్తుపోతున్నారు. ఇతనికి ఆ అధికారం ఎవరిచ్చారు, ఎక్కడనుండి వచ్చింది అని ఆశ్చర్యపడుతున్నారు. విచక్షణారహితమైన ఇతని దోపిడి పదవిలోవున్న ఆ యువకుడి భవిష్యత్తును నాశనంచేస్తుంది.

ఎవరావ్యక్తి, ఏమిటాకథ అని అడుగుతారా. అతను తనపద్ధతి మార్చుకోకుంటే అప్పుడు చూద్దాం!

సభ్యతకాదు

ఇటీవల నేను పాల్గొన్న ఒక సభలో అందివ్వబడినవిలాసర్థారిమాలికను తీరిగ్గా ఇంటివద్ద చదువుకుంటే నాకనిపించింది. పొగడ్తలకు, పుత్ర్యేకంకు, అలంకారాలకు కొదవేమనేది లేదా! ఏ వ్యక్తిని గుర్చి ప్రశంసావాక్యాలు వలికారో ఆవ్యక్తికైనా దరిదాపుగా లాను వాటికి అర్హుడనే అభిప్రాయం కలుగవలసిన అవసరంలేదా? పొగడ్తలు సహజంగా, నిజానికి దగ్గరగావుంటే ఇంపుసొంపుగాని, ప్రశంసలకు పాత్రమైన వ్యక్తికే ఎబ్బెట్టుగాతోచి ఇబ్బందిపడేట్లుగా వుంటే అది ఎవరికి గౌరవం అనిపించింది. వైజాతకుడు... ఈ గద్ద దొద్దపేరు నిలబెట్టిన... విశ్వంఏమిటి విశ్వాంతరాళం... అనార్హులేవార్హ...

ఈ మాటలు పీకెట్టాలున్నాయోగాని నాకు తిక్కెను కల్గిస్తున్నాయి. కాని నాకూ గౌరవభావంగల ఒక వ్యక్తినిగుర్చి, నా కంటే అనుభవజ్ఞుడు సమర్థుడు అధికుడు అయిన ఒక ఇర్షినిగుర్చి, నాకూ పాత్రవున్న ఆ సభలకన్నిగుర్చి నేనే వ్యాఖ్యానించడం సభ్యతకాదని నాకు నేనే బుద్ధిచెప్పుకొని, నాకలం దావరాన్ని నన్ను క్షమించమని కోరుకున్నాను.

—ఎన్.ఎస్.

కాంగ్రెస్‌కు ప్రమాదమే

(2వ పేజీ తరువాయి)

ఎవరైతే మేలు అని అడిగితే, 58 శాతం రాజీవ్‌గాంధీనే వరించారు. వి పి సింగ్‌కు వచ్చింది 37 శాతం ఓట్లే. రామకృష్ణ హెగ్డేతో పోల్చినప్పుడు 67 శాతం మంది, జ్యోతిబసు ప్రక్కన నిలబెట్టినప్పుడు 60 శాతం ప్రజలు రాజీవ్‌గాంధీయే ప్రధానిత్వానికి అర్హుడు అని తేల్చి చెప్పారు.

రాజీవ్‌కాక ఇంకెవరైతే మేలన్నప్పుడు మాత్రం 63 శాతం ఓట్లు వి పి సింగ్‌కు పోలైనాయి. పాపం ప్రధానిత్వానికి ఎగిరెగిరి పడుతున్న మన ఎన్టీ రామారావును 85 శాతం మంది ప్రధానిత్వానికి అనర్హుడని తిరస్కరించారు. దక్షిణాదిలోకూడా ఆయనకు 27 శాతం ఓట్లు పడితే, వి పి సింగ్ 42 శాతం ఓట్లు తెచ్చుకున్నారు.

ప్రధానిగా రాజీవ్ పనితీరు ఎట్లావుంది అని అడిగితే, 38 శాతం మెచ్చుకున్నారు, 33 శాతం ఫర్వాలేదన్నారు; 29 శాతం మాత్రం పెదవి విరిచారు.

ఇంకొక విచిత్రమేమిటంటే బోఫోర్సు, ఫెయిర్‌ఫాక్స్ వంటి సవాలక్ష కుంభకోణాలు వెలికివచ్చిన తర్వాతకూడా దేశంలో 50 శాతం మంది ప్రజలు వి. పి. సింగ్ కంటే రాజీవ్‌గాంధీనే నిజాయితీపరుడని విశ్వసిస్తున్నారు. 57 శాతంమంది ఆయన కంటే రాజీవ్ పరిపాలనాదక్షుడని మెచ్చుకుంటున్నారు. 56 శాతం మంది రాజీవ్ గాంధీ, వి. పి. సింగ్ కంటే అధికంగా పేదల పక్షపాతిఅని తేల్చిచెప్పే, 57శాతం మంది ఆయన ఈయనకంటే స్పష్టమైన విధానాలు కలిగిన, నిలకడ కలిగినవాడని నమ్ముతున్నారు. మొత్తంమీద ప్రధానిగా, రాజకీయ నాయకుడిగా, పార్టీ అధినేతగా ఏ కోణంనుంచి చూసినప్పటికీ వి. పి. సింగ్ రాజీవ్‌గాంధీ వలె ప్రజాభిమానం పొందలేక పోతున్నారు.

దానికంటే విడ్డూరంపడగిన విషయమేమిటంటే దేశంలో 66 శాతంమంది ప్రజలకు అసలు జనమోర్చా అంటే ఏమిటో ఎవరికోకూడా తెలియదట. ఎంతో ఆర్భాటంగా, అట్టహాసంగా, అంతర్జాతీయ పత్రికలలోకూడా విశేష ప్రాధాన్యంతో వి. పి. సింగ్ అలహాబాద్ ఎన్నికలో విజయం సాధించిన విషయం 82 శాతంమంది భారతీయ మహిళలకు తెలియదంటే తెలియదు. అసలా ఎన్నికలో విజేత ఎవరో తమకు తెలియదని 74 శాతం మంది గ్రామీణ ఓటర్లు, 49 శాతంమంది పట్టణ ఓటర్లు తెల్లముఖం పెట్టారు.

ప్రతిపక్షాలు కలిసి, ఒకటిగా తమ దగ్గరకు వస్తే ఓట్లేసి గెల్పించే, అధికారంలో నిలబెడతామని వాగ్దానం చేస్తున్న ఈ ప్రజలలోనే, అసలు ప్రతిపక్షాలు కలిసి వుంటాయన్న నమ్మకంలేదు. వి పి సింగ్ ప్రభావం దట్టంగావుండే ఉత్తరాది రాష్ట్రాలలోకూడా 62 శాతం మంది ఈ కలయిక కొనసాగకా నిలవదని గట్టిగా నమ్ముతున్నారు. దేశం మొత్తంమీద 65 శాతం మంది ప్రతిపక్షాల ఐక్యతాయత్నాలు పారేవనని తేల్చిపారేశారు.

ఇదీ పరిస్థితి!

సింహపురి

(4వ పేజీ తరువాయి)

వాద్యాలేకాదు, కురిపించబడిన పూలజల్లులు అయనకు దారికనబడకుండా పొరవప్పి నట్లుగా వుత్తేంది. ఎన్నులవిందు జేస్తుండిన రైల్లుకాంతిని మిరుమిట్లుగొలిపింది.

సంస్థ మేనేజరు శ్రీ సుబ్బారావు ప్రత్యేకులు దక్కువి ఏర్పాట్లు చేశారు.

వర్ధమాన సమాజం ఎన్నికలు

వర్ధమానసమాజం కార్యవర్గ ఎన్నికలు సెప్టెంబరు 19 తేది జరుగుతాయట. చందాలు చెల్లించని సభ్యులు ఈ నెలాఖరులోగా సెక్రటేరియట్ దగ్గర కట్టేయాలట. అగస్త్యరెడ్డి వెంకురెడ్డిగారు చెప్తున్నారు.

విశ్వహిందూపరిషత్

విశ్వహిందూ పరిషత్ నెల్లూరు టౌన్ కమిటీకి శ్రీ ఎర్రపల్లి గోపిందు శెట్టి గౌరవ అధ్యక్షుడుగా ఎంపికైనారు. అధ్యక్షుడుగా డాక్టర్ జి. చలమయ్య, కార్యదర్శిగా శ్రీ సూరిశెట్టివెంకయ్య, సంయుక్తకార్యదర్శిగా శ్రీ వి. పార్థసారధి, కోశాధికారిగా శ్రీ అనుమలశెట్టి హరినారాయణ ఎన్నికైనారు. ఉపాధ్యక్షులు, సహకార్యదర్శులు, ఇతర సభ్యులజాబితాకొంచపేటిదాంతాడంత వుంది.

రంగడి బంగారు గరుడ వాహనాన్ని తక్షణం రిపేరుచేయించాలని పరిషత్ కోరింది. ఈ వాహనం పెంచలకోన అగ్నిప్రమాదంలో సర్వనాశనమైపోయింది. అప్పటినుంచి దాని రిపేరుకు తలపెట్టినవాడే లేకుండాపోయాడు.

గృహనిర్మాణంలో కొత్తపద్ధతులు

రాష్ట్ర గృహనిర్మాణ సంస్థకు చెందిన ప్రాంతీయ హౌసింగ్ డెవలప్‌మెంట్ సెంటర్‌వారు ప్రాంతీయ సాంకేతిక వర్క్‌షాప్, సెమినార్‌ను ఇటీవల కస్తూరిబా కళాక్షేత్రంలో నిర్వహించారు. హౌసింగ్ డెవలప్‌మెంట్ సెంటర్ సివిల్ ఇంజనీరు శ్రీ పి. ఎస్. శాస్త్రి వర్క్‌షాప్ ముఖ్య ఉద్దేశాలను వివరించారు. గృహనిర్మాణాన్ని ఎక్కువ సులభతరం, త్వరితం, ఆధునికంచేసేపద్ధతులు రూపొందించి, ఇదవరకు 30 మంది యువకులకు రోజువారి 30 రూపాయలవేతనంతో శిక్షణ ఇస్తామని, ఈ పద్ధతిని జిల్లాలో కొత్తగా ప్రవేశపెడుతున్నామని ఆయనన్నారు. హౌసింగ్ కార్పొరేషన్ జిల్లా మేనేజరు శ్రీ పి. రవిప్రకాష్ స్వాగతించారు. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ ఎస్. ఎం. ఎ. కె. అజాద్ వందనసమర్పణ చేశారు. ★

సందేహాలు

27 తేది శనివారం శ్రావణ పూర్ణిమ

ముహూర్తములు

27 తేది శనివారం రాత్రి 11.45 గంటలకు వృషభలగ్నమున వివాహ, గృహప్రవేశములకు.

29 తేది సోమవారం ఉదయం 10-26 గంటలకు తులా లగ్నమున వ్యాపార ప్రారంభ, శంకుస్థాపనలకు.

31 తేది బుధవారం ఉదయం 9.35 గంటలకు తులా లగ్నమున వ్యాపార ప్రారంభ, ఉపనయన, వివాహ, శంకుస్థాపనలకు శుభముహూర్తములు.

పుబ్బకార్తె

30 తేది పుబ్బ కార్తె ప్రారంభము. 29, 30, 2 తేదీలు మనప్రాంతమునకు వర్షసూచన.

ఆగస్టు తిథులు

27 శని పూర్ణిమ సా. 4.56 గం. వ.
28 ఆది పాడ్యమి సా. 2.45 గం. వ.
29 సోమ విదియ ప. 12.00 గం. వ.
30 మంగళ తదియ ఉ. 9.45 గం. వ.
31 బుధ చవితి ఉ. 7.27 గం. వ.
తదుపరి పంచమి పూర్తి

సెప్టెంబరు తిథులు

1 గురు షష్ఠి రా. 8.40 గం. వ.
2 శుక్ర సప్తమి రా. 2.16 గం. వ.

—స్వయంపాకుల శ్రీనివాసులు ఎం. ఏ.

అద్దంకి డి. ము కోర్టులో

EP 60/85 CS 410/77 (Chirala DMC)

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రెప్రజెంటెడ్‌బై బ్రాంచ్ మేనేజర్ —డి.హెచ్.ఆర్.

Vs

అవ విరుపతమ్మ (Died) మరియు ఇతరులు —జె.డి.ఆర్‌లు

ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టువారి సమక్షములో 5.9.88 వేలం జరుపబడును. పాల్గొనదలచినవారు 5.9.88వ తేది పగలు 10.30 గంటలకు హాజరయి పై వేలములో కోర్టువారు స్థిరపరచిన షరతులకు లోబడి పాటపాడుకొనవచ్చును.

Item No. 1 షెడ్యూలు

ప్రకాశంజిల్లా రిజిస్ట్రేషను, మార్టూరు సబ్‌రిజిస్ట్రేషన, నాగరాజుపల్లి గ్రామము సర్వేనెంబరు 468/4లో 1.వ జెడిఆర్ బాబూకు వేలం వేయబడవలసిన ఆస్తుల వివరంకు హద్దులు.

తూర్పు : సి. వెంటయ్య, దక్షిణం : గంగవరపు సుబ్బయ్య, పడమర : బాటవ్. నెం. 2 డి నెం. 468/5, ఉత్తరం : పూసపాటి చినకోటయ్య.

ఈ హద్దులవర్య యి 1.50 సెంట్లు

DHR Value 4, 000/ Ameena Value 12, 000/-

Item No. 2

ప్రకాశం జిల్లా మార్టూరు సబ్ రిజిస్ట్రేషన నాగరాజుపల్లి గ్రామం డోర్ నెం. 468/5లో 1.వ జెడిఆర్ బాబుకు వేలం వేయబడవలసిన ఆస్తుల వివరంకు హద్దులు.

తూర్పు : బాటవ్ నెం. 1 డి నెం. 468/4 దక్షిణం : గంగవరపు సుబ్బయ్య పడమర : పోరంబోకు. ఉత్తరం : బెక్కా కోటయ్య.

ఈ హద్దుల మధ్య యి 0.72 సెంట్లు మొత్తం విస్తీర్ణం యి 18.75 సెంట్లు

వేలం తేది : 5.9.88 డి.హెచ్.ఆర్. విలువ 8,000/-

ప్రకటన ప్రచురించిన : 12.9.88 అమీనా విలువ 5,760/-

కోర్టువారి ఉత్తర్వులు ననుసరించి

డి. వి. రాఘవరావు
డిక్రీహోల్డరు తరఫు అడ్వకేటు.



"స్వాతికిరణం" సెట్లో వాణిశ్రీ జన్మదినోత్సవం. కుడివైపున ఆమె కుమార్తె. వెనక వైపున ఆమె భర్త, నటులు కాంతారావు, రమ్యకృష్ణ ఇతరులు.

ఎన్టీఆర్ 'విశ్వామిత్ర'కు కృష్ణ 'అవినీతి చక్రవర్తి' పోటీ

మళ్ళీ ఎన్. టి. ఆర్. 'బ్రహ్మర్షి విశ్వామిత్ర' చిత్రంపై దృష్టి మరల్చారు. నేషనల్ ఫ్రంట్ అధ్యక్షుడుగా వుంటూ, ముఖ్యమంత్రిగా వుంటూనే ఈ చిత్రాన్ని ఎలా రూపొందిస్తారో గాని పార్లమెంట్ ఎన్నికలముందు 1989 ఆగస్టులో విడుదలచేయడానికి నిశ్చయించారట.

అదే సందర్భంలో హీరో కృష్ణ బావ యు. సూర్యనారాయణబాబు "అవినీతి చక్రవర్తి" అనే రాజకీయ వ్యంగ్య చిత్రాన్ని విడుదలచేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఇందులో కృష్ణ హీరో.

ఏచిత్రం ఎవరికంగా ప్రేక్షకులను ఆకర్షిస్తుందో అప్పటి పరిస్థితులనుబట్టి వుంటుంది.

మద్రాసు సినిమా వార్తలు

సుమన్ మీది కేసులు కొట్టివేత

సీనా (22), ఆమె అక్క సునీత (24) 21-4-86 న మద్రాసు అశోకనగర్ లోని ఒక సినిమా థియేటర్ వద్ద నిలుచునుండగా సుమన్ కారుఆపి, వాళ్ళను వాళ్ళ ఇళ్ళలో దిగబెడతానని చెప్పి, కారులో ఎక్కించుకుని, బలాత్కారం చేయబోయినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇంటికి వెళ్లి వస్తుల విక్రయించే సీల (31) లక్ష్మి (22) లకు సినిమాలలో చాన్సులిప్పిస్తానని ఆశ పెట్టి కూల్ డ్రింక్ లో మత్తుమందు కలిపి, నగ్నంగా ఫోటోలు తీసినట్లు ఫిర్యాదు చేశారు. 18-6-86 న సుమన్ ఖైదుచేయబడ్డారు. 4 నెలల తర్వాత 1-10-86 న చెంగల్పట్టులోనే ఉండాలన్న నిబంధనమీద విడుదలచేయబడ్డారు. అగస్ట్

—కొరవ 11 వ పేజీలో

ఒక్కటంటే ఒక్కనెలలో ఏడుచిత్రాల విడుదల- వంద పేర్లు రిజిష్టరు

ప్రాణస్నేహితులు, పెళ్ళిచేసిచూడు, ఓ. కార్మిక కథ, రాముడు-భీముడు, అన్నా చెల్లెలు, జీవనగంగ, జీవనజ్యోతి వగైరా చిత్రాలతోపాటు ఎన్నో డబ్బింగ్ చిత్రాలు కూడా సెప్టెంబర్ లో విడుదలకానున్నాయి. వీటిలో ఏ రెండో మూడో తప్ప తక్కినవి కానుగోలుదారులను ముంచేవే అని పరిశ్రమలోని పలువురి అభిప్రాయం.

రిజిస్టర్ చేయబడిన కొన్ని కొత్త చిత్రాల పేర్లు

> ఏమైపోతుందో
> మన తెలుగు
> సినీ పరిశ్రమ

ఎస్. కె. ఆర్ట్స్: మిస్టర్ రామారావ్, శ్రీ వెంకటేశ్వరా ఆర్ట్ ప్రొడక్షన్స్: బాలకృష్ణుడు, పద్మావతి ఫిలిమ్స్: ఇదే ఇంటిల్లిపాదీ చూడదగ్గ సినిమా, విజయమాధవి కంబైన్స్: కదలండు-పదలండు, లక్ష్మి ప్రొడక్షన్స్: మహిళలు మహారాణులు, అశ్వని ఆర్ట్ క్రియేషన్స్: నా పెళ్ళాం నా ఇష్టం, మహేశ్వరి పరమేశ్వరి ప్రొడక్షన్స్: స్టేట్ రౌడీ, శశాంక ఆర్ట్స్: తాతయ్య పెళ్లి మనవడి శోభనం, అమ్మలాఫిలిమ్స్: యుద్ధకాండ, ఓం శ్రీ శక్తివినాయక ఎంటర్ ప్రైజెస్: వంశోద్ధారకుడు, దమయంతి ఆర్ట్ ప్రొడక్షన్స్: త్రినేత్రుడు, శ్రీ ప్రభుపాదవాని: శ్రీకృష్ణలీలలు, శ్రీ జయలక్ష్మి ఎంటర్ ప్రైజెస్: సూపర్ సుప్రీమ్, అరుణోదయ ఆర్ట్ పిక్చర్స్: సింహంలాంటి మనిషి, రాజేశ్వరి ఫిలిమ్స్: ప్రేమ, నాగార్జున ఫిలిమ్ మేకర్స్: పెళ్ళికప్పలు, ఓం శ్రీ శక్తి వినాయక ఎంటర్ ప్రైజెస్: పసుపు-కుంకుమ, ఉషామూవీస్: నెత్తురుదీపం, విశ్వామిత్ర క్రియేషన్స్: నాతిచరామి, అంజనానాగ వేలాంగిణి కంబైన్స్: నాగపౌర్ణమి, సంతోష్ ఆర్ట్ పిక్చర్స్: మృత్యుముఖం, క్లయిమ్స్ ఇండియా లిమిటెడ్: మీరేచెప్పండి, మిఠాయి మూవీస్: మరో పోరాటం, విజ్ఞానవివేక ప్రొడక్షన్స్: మార్చండి ఈ చరిత్ర, శ్రీ దత్తసాయి క్రియేషన్స్: మనిషి, ఎవర్ గ్రీన్ ఆర్ట్ పిక్చర్స్: కుంకుమరేఖ, సౌదామిని క్రియేషన్స్: ఖైదీ నెం. 1, పల్లవి సినీ కంబైన్స్: రాణీ ఛరణ్, లీలామూవీస్: హరహర మహాదేవ, శ్రీ విజయలక్ష్మి ఆర్ట్ ప్రొడక్షన్స్: మరానాగూండా, గూండారాజ్యం, గోపీకృష్ణా ఎంటర్ ప్రైజెస్: గండర గండడు, గుడివాడ ఫిలిమ్స్: ఎవరుదొంగ, జయలక్ష్మి సినీ కంబైన్స్: ఆనాటి చింతామణి, క్లయిమ్స్ ఇండియా లిమిటెడ్: డాక్టర్ హీరో, శ్రీ ఉషా ఆర్ట్ ప్రొడక్షన్స్: ధృవనక్షత్రం, ధృవతార, విజ్ఞాన వివేక ప్రొడక్షన్స్: దేశం నాకేం చేసింది, శ్రీ

-కొరవ 11వ పేజీలో

అంచనాలను మించి యిచ్చేది గ్రోమోర్



ఎందువల్లనంటే, దమ్ములోనే కాక పైరు మీద కూడా వేయుటకు అనువైనది.

అంతేకాదు....

- భాస్వరం, నత్రజని అత్యధికంగా సమపాళ్ళలో వున్న ఒకే ఒక ఎరువు.
- ప్రతి గ్రోమోర్ 28-28-0 బస్తాలోను 50 కిలోల ఎరువు! చాలా వాటిలోలా 40 కిలోలు కాదు.
- ప్రతి గ్రోమోర్ 28-28-0 బస్తాలోను 28 కిలోల పోషక పదార్థాలు ఏ ఇతర కాంప్లెక్స్ ఎరువులోను లేనంత నత్రజని 14 కిలోలు. కనుక శ్రేష్ఠమైన బంగారు పంట రాలగలదు.
- గ్రోమోర్ 28-28-0లో నత్రజని అమ్మోనియా రూపంలోనేగాక అమైడ్ (యూరియా) రూపంలో కూడా వుంది. అందువలన, నత్రజని అమ్మోనియా రూపంలో ఎక్కువ కాలం మొక్కలకు లభ్యమవుతూ వుంటుంది.

గ్రోమోర్ 28-28-0 చేనుకు చేవ. రైతుకు రొక్కం - గ్రోమోర్

OBM 829 TG/A



స్త్రీల పాలిట కల్పతరు!



లోధ్ర

ఆరోగ్యవంతులైన స్త్రీలకు 80 సంవత్సరములుగా ఇవ్వబడుచున్నది.

ఉచిత వైద్య సలహాకు ఈ కూపనును మీ పూర్తి వివరములతో పంపండి.

పేరు ....

చిరునామా ....

................PIN................

కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్ రాయపేట, మద్రాసు-14

జిల్లావార్తలు (5వ పేజీ తరువాయి)

అంతేగాకుండా ప్రకటించడమేకాని, పేదవాళ్ళ పట్టాల వ్యవహారం చాల అలంకరగా వుంటున్నది. ఒక్క స్థలమే ఎందరి పేరులోనో పట్టాలు సృష్టించడం కూడా జరుగుతున్నది. ప్రత్యేకంగా రీ అన్యాయాలకు తగినదండు!

గోర్బచేవ్ మీద నెల్లూరు సి. పి. ఎం. ధ్వజం!

20, 21 తేదీలలో నెల్లూరులో జరిగిన సి. పి. ఎం. డివిజన్ మహాసభలో పార్టీ జిల్లా కార్యదర్శి, శాసనసభ్యుడు శ్రీ జక్కా వెంకయ్య రష్యా అధిపతి గోర్బచేవ్ మీద ధ్వజమెత్తారు. గోర్బచేవ్ స్టాలిన్‌ను విమర్శిస్తూ ప్రవేశపెట్టిన విధానాలు కాలం చెల్లిన కృశ్చేవ్ విధానానికి ప్రాణంపోయడమే అని వెంకయ్యగారన్నారు. పెట్టుబడిదారీ దేశాలలో, బూర్జువా పార్టీలలోకూడా లేని చచ్చినవారిని విమర్శించే సాంప్రదాయం రష్యాలో రావడం విచారకమన్నారు.

డివిజన్‌లో పార్టీ బలం పుంజుకున్నదని సంతృప్తిపడుతూ, ఆ బలాన్ని ఇంకా పెంచుకోవాలని మహాసభ నిర్ణయించింది. శ్రీ డి. రమణయ్య, శ్రీ టి. వి. భానుమూర్తి వుపన్యసించారు. రమణయ్య కార్యదర్శిగా తిరిగా ఎన్నికైనారు. కృష్ణపట్నం రేవును అభివృద్ధి చేయాలని, అల్లూరు పెద్దమెట్లగావాల్ల సూపర్ థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని నెలకొల్పాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

గూడూరు చోరీకాదు పడారుపల్లి చోరీ!

మొన్న 6 తేది సంచికలో గూడూరులో చోరీ అన్నవార్తలో దొంగతనం జరిగింది గూడూరులో కాదంటున్నారు చోరీ బాధితుడు పెయ్యం రమణయ్య. దొంగతనం జరిగింది నెల్లూరు పడారుపల్లిలోని తన నివాసంలో అంటున్నాడాయన. నెల్లూరు పోలీసుకుఫిర్యాదుచేసినా పట్టించుకోవడంలేదని; విచారించి తన సొమ్ము తనకిప్పించాలని కోరుతున్నారు.

దుత్తలూరు ఆంధ్రా బ్యాంక్

దుత్తలూరు ఆంధ్రా బ్యాంక్‌ను పాత భవనంనుండి, లాకర్ సౌకర్యంగల విశాలమైన కొత్తభవనానికి మొన్న 17 తేది మార్చారు. ఈ సందర్భంగా చిన్నసభ; బ్యాంకు రీజనల్ మేనేజరు శ్రీ జె. ఎస్. శాస్త్రి అధ్యక్షించారు. శ్రీ అనిల్‌కుమార్ పందనాలు చెల్లించారు.

తురిమెర్ల పశువుల కరెంటు చావు

సైదాపురం మండలం తురిమెర్ల కరెంటు మహాత్ముల పుణ్యమా అని పేద రైతులకు చెందిన నోరూ వాయీ లేని ఆరు బర్రెలు చచ్చిపోయి బుక్కున్నాయి. 16 తేది సాయంకాలం పెనుగాలి తురిమెర్లను ఒక వూపు వూపింది. గాలికి కరెంటు తీగెలు టపటపమని తెగిపడిపోయినాయి; వాటిని పట్టించుకున్న దిక్కూ, పైకిలేపి స్తంభాలకు కట్టిన నాధుడూలేడు. మేతకుపోయి ఆ దోవన వస్తుండిన ఆరు బర్రెలు కాళ్ళకు కరెంటు తీగెలు తగిలి చచ్చినాయి. వీటి విలువ ఆరువేల రూపాయలు. ఆ రైతుల గోడు పట్టించుకున్నవారేలేరు.

కరెంటు తీగెలను ఇంత నిర్లక్ష్యంగా వదిలేశారే, అదే మనుషులకే తగిలితే, ఏమయ్యేది? అయినా ప్రజలగోడు ఎవరికి కావాలి?

ఆగస్ట్ 15

ఈ క్రింది గ్రామాలలో స్వాతంత్ర్య దినోత్సవం వైభవంగా జరిగింది—

వరికుంటపాడు: మండల ప్రజాపరిషద్ అధ్యక్షురాలు శ్రీమతి సుంకర నాగేశ్వరి ఉన్నత పాఠశాల, మండల కార్యాలయం, పంచాయితీ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. శ్రీ సుంకర హనుమంతరావు, శ్రీ యస్. పుల్లయ్య మాట్లాడారు.

* * *

సోమమోపూరు: వాణిశ్రీ జిల్లాప్రజాపరిషద్ ఉన్నతపాఠశాలలో హెడ్మాస్టరు శ్రీ లక్కాకుల రామకృష్ణయ్య జెండాఎగురవేశారు.

* * *

ముత్తుకూరు: మండల ప్రజాపరిషద్ అధ్యక్షుడు శ్రీ వేమారెడ్డి వెంకటకృష్ణారెడ్డి మండల కార్యాలయం, సివిల్ కార్యాలయం, ప్రాథమిక పాఠశాలల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మండల అభివృద్ధి అధికారి శ్రీ యస్. వి. సుబ్బారావు కూడా ప్రసంగించారు.

* * *

మర్రిపాడు: మండల సర్వోదయ పాఠశాలలో ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ్యుడు శ్రీ యం. రాజమోహన్ రెడ్డి జాతీయజెండా ఎగురవేశారు. మండలాధ్యక్షుడు శ్రీ యం. వి. నారాయణరెడ్డి పాల్గొన్నారు. ప్రిన్సిపాలు వందన సమర్పణ చేశారు.

మర్రిపాడు మండలం కార్యాలయంలో మండల ఉపాధ్యక్షుడు శ్రీ దొరసాల కృష్ణారెడ్డి పతాకావిష్కరణచేశారు. చిలకపాడు, ఎగళ్ళపాడు పాఠశాలల్లో మండలాధ్యక్షుడు శ్రీ నారాయణరెడ్డి జండా ఎగరేశారు.

★

కావలి వార్తలు (5వ పేజీ తరువాయి)

కావలి వనమహోత్సవం

కావలి జీడిమామిడి పరిశోధనాస్థానంలో 16 తేది వనమహోత్సవం జరిగింది. వ్యవసాయ విశ్వవిద్యాలయం దక్షిణ మండల అసోసియేట్ డైరెక్టరు డాక్టరు ఎం. వి. రెడ్డి పరిశోధనాస్థానంలో నత్రజని స్థాపక వర్గానికి చెందిన చింతమొక్కను నాటి, చెట్లను పెంచవలసిన అవసరాన్నిగూర్చి సవివరంగా వుపన్యసించారు. పచ్చనిచెట్టు పసిడిబంగారంతో సమానమని శ్రీ ఎం. వి. రెడ్డి అన్నారు.

పరిశోధనాస్థానం శాస్త్రవేత్త డాక్టర్ ఎస్. రత్నాకరరెడ్డి నత్రజన స్థాపక చెట్లను గూర్చి మాట్లాడారు. సిండికేట్ బ్యాంకి మేనేజరు సుబ్బారావు, ఫీల్డు ఆఫీసరు పెద్దిరాజు, న్యాయవాది దశరథరామయ్యప్రభృతులు వుపన్యసించారు.

★

జనవాణి (8వ పేజీ తరువాయి)

కళాశాల మూతవల్ల వెయ్యిమందికిపైగా విద్యార్థులు విద్యాసంవత్సరం నష్టపోతున్నారు. ప్రభుత్వం కళ్ళుతెరవకపోతే విద్యార్థులు ఆందోళన చేస్తారు.

నెల్లూరు -డి. పెంచలరావు

సినిమా టిక్కెట్లు

నెల్లూరు టౌనులో సినిమా టిక్కెట్ల రేట్లు మరీ నింగినంటుతున్నాయి. కనీసం మునుపటిరేట్లకే మళ్ళీ తగ్గించితే ప్రజలకు మేలు.

నెల్లూరు -ఆర్. సురేం

కుక్కల బెడద

టౌనులో పిచ్చికుక్కల బెడద జాస్తిగా వుంది. వీధి లైట్లులేని సందుగొందుల్లో నడవాలంటేనే భయంగావుంది. మున్సిపాల్టీ వారు కుక్కలుపట్టేపని మళ్ళీ ప్రారంభించాలి.

నెల్లూరు —ఆలూరి అబ్బానందం.

తిరగబడ్డ జెండా!

మొన్న స్వాతంత్ర్య దినాన వి. ఆర్. లా కాలేజి భవనంమీద జాతీయజెండా తిరగేసి ఆవిష్కరించి వుంచింది. చూడటుచూసి అహా! ఏమి దేశభక్తి అని మురిసిపోవల్సి వచ్చింది. జాతీయజెండా ఎట్లా వుంటుందో కూడా తెలియని విద్యాధికులు, నాయకులు వున్నందుకు మనం గర్వపడాలి.

కలిచేడు -ఎస్. మహబూబ్‌బాషా

★

National నిప్పో స్పెషల్

నిప్పో స్పెషల్ ఎప్పుడూ సరిక్రొత్తగా 'టాప్‌సీల్'తో నాణ్యతకి సంబంధించిన I.S.I. చిహ్నంతో వస్తుంది. టాప్‌సీల్ వున్న మొట్టమొదటి పేపర్ క్లాట్ బ్యాటరీ నిప్పో స్పెషల్. ప్రపంచ ప్రసిద్ధి చెందిన మట్సుషిటా ఎలక్ట్రిక్ - జపాను వారి (నేషనల్ పానసోనిక్ టెక్నిక్స్ ప్రాడక్ట్స్ తయారీ దారులు) సాంకేతిక విధానంతో తయారు చేయబడి, అత్యుత్తమంగా పని చేస్తుంది. దీర్ఘకాలం మన్నుతుంది.



National నిప్పో స్పెషల్

ప్రపంచ ప్రసిద్ధి చెందిన
జపాన్‌లోని మట్సుషిటా ఎలక్ట్రిక్ వారి
సాంకేతికవిధానంతో తయారుచేయబడింది

‘మా తెలుగు తల్లి’

తెలుగు పేరును భ్రష్టు పట్టించిన

"మా తెలుగుతల్లి", ఈ పేరులో ఎంతో సమ్మోహనం నిండివుంది. ఎంతో సొంపు వుందివుంది. తెలుగువారి సర్వం ఈ పేరులో ఇమిడివుంది. తెలుగువారి గర్వం ఈ పేరులో పొదగబడివుంది. మా తెలుగుతల్లికి మల్లెపూదండ అన్న ప్రార్థన వుండనేవుంది. ఇంత గౌరవప్రదమైన, గణనీయమైన పేరుతో సినిమా తీస్తున్నవారు ఆ స్థాయిని నిలబెట్టగలిగి వుండాలి.

కథ, మాటలు, స్క్రీన్ ప్లే, దర్శకత్వం, రెండు పాత్రల పోషణబాధ్యత వహించి "మా తెలుగుతల్లి" చిత్రాన్ని రూపొందించిన పరుచూరి బ్రదర్స్ నటపవిత్రమైన పేరును అన్నివిధాలా కించపరిచారని చెప్పాలి. తెలుగుతల్లిని భ్రష్టుపట్టించారని చెప్పకతప్పదు.

తెలుగుతల్లిని అన్నపూర్ణమ్మ (శారద) పాత్రలో ప్రతిబింబింపదలచుకున్నారు పరుచూరి బ్రదర్స్. కాని ఆ పాత్రలో ఎక్కడా ఆ తేజం కనిపించదు. ఆపాత్రను నడిపినవిధానం రోతగా వుంది.

కథగా చెప్పుకోదగింది చిత్రంలో ఏమీ లేదు. ఈనాడు సమాజంలో వీరవిహారం చేస్తున్న సమస్యలన్నిటినీ ఏరి ఇందులో చూపారు. ఇందులో చూపని సమస్యంటూ వేరేలేదు. ఈ సమస్యలన్నీ ఇదివరకు ఎన్నోచిత్రాల్లో చూచినవే. ఈ పాత సమస్యలను కాస్తయినా కొత్తపంథాలో చూపుదామన్న ప్రయత్నం ఎందునా జరగలేదు. అందువల్ల చిత్రం ముఖం మొత్తినట్టుగా వుంది.

మద్యపానం, మానభంగాలు, నిరుద్యోగం, నిరుపేదల ఆకలి, కార్మికుల కష్టాలు, తీవ్రవాదం, మాదకద్రవ్యాల స్మగ్లింగ్, పగ, ప్రతీకారం, హత్యలు, విప్లవం, రక్తపాతం, దిగజారిన న్యాయవ్యవస్థ, అమ్ముడుపోయిన రక్షణవిధానం, రాజకీయకుట్ర ఇలా ఒకటేమిటి రకరకాల సమస్యలను చొప్పించారు. ఇక ఈ సమస్యలన్నిటికీ సంబంధించిన పాత్రలసంఖ్య చాలాఎక్కువే. లెక్కలేనన్ని సమస్యలతో పాత్రలతో నిండిన ఈ చిత్రం గడబిడ సేవజనం తొక్కిడిలా అనిపిస్తుంది. ఇన్నిసమస్యలకు పరిష్కారమార్గం చూపటంలోని అస్తవ్యస్తంవల్ల, ఎన్నో పాత్రలను నడపటంలోని అవకతవకలవల్ల చిత్రమంతా గందరగోళంగా తయారైంది.

చిత్రసమీక్ష

గ్రిద్దలూరు గోపాలరావు

ఈ సమస్యలన్నీగాక మరోసమస్యను చిత్రం చివరన వినిపించారు. భూసంస్కరణలు అమల్లోకివచ్చినప్పుడు భూస్వాములు కొందరు, బినామీ పేర్లతో మిగులుభూములు ఇతరులకు బదిలీచేశారు. 1988 మే 12న భారత రాష్ట్రపతి జారీచేసిన ఆర్డినెన్స్ ప్రకారం బినామీపేర్లతో భూములుపొందిన వారు తిరిగి ఆ భూమిని భూస్వాములకు ఇవ్వనక్కరలేదు అన్న విషయాన్ని చిత్రం ముగింపులో నేపథ్యంలో చెప్పించారు. కాని ఈ సమస్య చిత్రంలో కనిపించదు.

ఇన్నిసమస్యలను, అందులోనూ చాలా పాతబడిపోయినవాటిని ఒకే చిత్రంలో చూపాలనుకోవటం తెలివితక్కువ. ఆ సమస్యలను సరిగాచూపలేకపోవటం, వాటికి పరిష్కారమార్గం కనుపరచకపోవటం మరీ తెలివితక్కువ. ఏ సన్నివేశంలోను వాస్తవికత కనిపించదు.

అన్నపూర్ణ అనేఆమె (శారద) అన్నపూర్ణా మెస్ నడుపుతూవుంటుంది. ఈమెను తెలుగుతల్లిగా భావించాలి. అన్నపూర్ణ తన మెస్‌లో విద్యార్థులందరికీ తల్లిలా అన్నం వండిపెడ్తుంది. గురువులా అదుపులో పెడుతుంది. బెత్తం చేబట్టి అందరినీ తన అధీనంలో వుంచుకునేందుకు బెదిరిస్తుంది. నాయకురాలుగా విద్యార్థులను "శక్తి సైన్యంగా" తయారుచేస్తుంది. నలుగురు అన్నదమ్ములు (రంపతిరావు, చలసాని, వంకాయల, నర్రా) సాదా విలన్లుగా తమ స్వార్థంకోసం నానాదురాగతాలు చేస్తుంటారు. అన్నపూర్ణ "శక్తిసైన్యం" తో ఈ దురాగతాలు ఎదిరించటం వగైరా జరిగిపోతుంది.

అన్నపూర్ణ పాత్రను సరిగా మలచనందువల్ల ఈ పాత్రను పోషించిన శారద నటనాప్రతిభ దెబ్బతిన్నది. లాయర్ గాంధీరాజుపాత్ర కాస్త మెరుగ్గా కనిపిస్తుంది. ఇందులో పరుచూరి గోపాలకృష్ణ మాటలతో చురుగ్గాకనిపించాడు. పరుచూరి వెంకటేశ్వరరావు, శివకృష్ణ, మురళీకృష్ణ, దగ్గుబాటిరాజా సమాజానికి పనికొచ్చేవారుగా జాగానటించారు. అల్లూరి సీతారామరాజు గెటప్‌లో రంగనాథం తుపాకి పట్టి రేకెత్తించిన విప్లవం చప్పగావుంది. బ్రోకర్ సుబ్బారావు పాత్రలో మూర్తి నోటివెంట నెల్లూరు మాండలికం సరిగ్గా పలకలేదు. ఒక్కపాటా బాగులేదు. ఒకటిరెండు పాత్రలకుతప్ప మొత్తంమీద మాటలు బాగాలేవు. చక్రవర్తి సంగీతం చప్పగావుంది. ★

విద్యార్థి సంఘాలు (4వ పేజీ కొరవ)

ఆర్. రాము ఎన్నుకోబడ్డారు.

కె.ఎ.సి. స్వతంత్రులు

కె.ఎ.సి. జూనియర్ కాలేజిలో ఇండిపెండెంట్లే చాలావరకు నెగ్గారు. అధ్యక్షుడుగా ఎస్.కె. మస్తాన్, ఉపాధ్యక్షుడుగా ఓ. శ్రీరాములు, కార్యదర్శిగా ఎన్. మాలకొండయ్య, సంయుక్త కార్యదర్శిగా ఎన్. రమేష్, గేమ్స్ కార్యదర్శిగా ఎమ్. రాజశేఖర్, విద్యార్థినుల ప్రతినిధిగా డి. మాధవి ఎన్నికయ్యారు.

వేణుగోపాలస్వామిలో

తె.వి.ప. విజయం

వేణుగోపాలస్వామి కళాశాలలో నాలుగేళ్ళ తర్వాత ఎ.బి.వి.పి.ని మట్టికరిపించి తెలుగు విద్యార్థి పరిషత్ విజయం సాధించింది. ప్రెసిడెంట్ వి.వి. సుబ్బారావు, వైస్ ప్రెసిడెంట్ ఎ.బి. జయభాస్కర్‌రాజు, సెక్రటరీ పి. వెంగయ్య, వైస్ అర్ట్స్ సెక్రటరీ పి. హెచ్. శివహరిప్రసాద్‌రావు, మహిళాప్రతినిధి వి. పద్మావతి.

జి.వి.ఆర్.ఆర్. లో

ఎ.బి.వి.పి.

జి.వి.ఆర్.ఆర్. జూనియర్ కాలేజిలో ఎ.బి.వి.పి. వారు గెలిచారు. ప్రెసిడెంట్. కె. ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్. కె. నాగేంద్రరావు, సెక్రటరీ. ఆర్. శేషులు, జాయింట్ సెక్రటరీ. యు. వెంకటకృష్ణ, సీనియర్ అర్ట్స్ రెప్రజెంటేటివ్. ఓ. నాగయ్య, సీనియర్ సైన్స్ రెప్రజెంటేటివ్. బి. కామేశ్వరప్రసాద్, జూనియర్ అర్ట్స్ రెప్రజెంటేటివ్. కె. శివపతి, జూనియర్ సైన్స్ రెప్రజెంటేటివ్. ఎం. కృష్ణప్రసాద్ ఎన్నికైనారు. ★

మధురకవి

(4వ పేజీ కొరవ)

శోభితమై, హృద్యమై తనరారుచున్నాయి.

"కాంక్ష నవమాసములుమోసి కష్టమొంది
నిన్నుగని పెంచి పెద్దవానిగనొనర్చి
మమత లాలించి పాలించి మలచినట్టి
తల్లిఋణమునుదీర్ప నీతరమెవత్స?"

• • •

ఆకలికిదూలి నీ వేడ్చినప్పుడెల్ల
మమ్మవను నిన్ను పైకెత్తి యక్కుజేర్చి
కడుపునిండగ స్తన్యంబు గుడిపినట్టి
తల్లిఋణమునుదీర్ప నీతరమె వత్స?

కృష్ణారావు అనుగుపుత్రుడు కామరాజు ఆరుసంవత్సరాల వయస్సులో మరణించాడు. అపుడు శ్రీ రావు "పాపాయి" కావ్యాన్ని రచించాడు. అందులో తన ఆవేదనను ఎంత విషాదభరితంగా వర్ణించాడో చూడండి.

"ఏను సౌఖ్యంబునొందుట గానలేక
నీకు కడుగుర్రిగాటోలు గానయున్న
మూటగలుపుదునే పండువంటి సుతుని
పెనదికాలమ! నీకేమి చేటుమూడె"

• • •

"అకట! ముకువచ్చులారనియట్టి నినుగు
వంత మొందింప నీ కక్కమయ్యెగాని
అల్లి మంగళాకాదని అమలగుణుని
మసుడబుట్టింప నీ కక్కమగునె మిత్తి!" ★

సినిమా

(9వ పేజీ కొరవ)

18న సుమజామీద చేసిన ఫిర్యాదులను వీనా, సునీత, షీల, లక్ష్మి ఉపసంహరించుకున్నారు. తత్ఫలితంగా సుమజాపై పోలీసులు పెట్టిన కేసులను సైదాపేట 9-వ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేటు శ్రీ ఎన్. రాధాకృష్ణన్ కొట్టివేశారు. ఇక సుమజా సుప్రీమ్‌కోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌ను వాపస్ తీసుకోవలసివుంది. దీనితో సుమజా ఇక బయటపడ్డట్లే.

కొనుగోలుదారులారా!

కళ్ళు తెరవండి

తక్కువ బడ్జెట్‌లో తీసిన కళ్ళు, జడి, సగటుమనిషి, ఘర్షణ వగైరా చిత్రాలు కొనుగోలుదారులను ఆకర్షించలేకపోయినా బాక్సాఫీస్ దగ్గర విజయాన్ని సాధించి, కొనుగోలుదారుల అంచనాలను తల్లక్రిందులు చేశాయి. వీరిదృష్టి ఎప్పుడూ భారీగా తయారయ్యే మసాలా చిత్రాల మీదే. అలాంటి పెద్దచిత్రాలనుకొని ఒక్కోసారి విపరీతమైన నష్టాలనుసైతం ఎదుర్కొంటారేగాని తక్కువ బడ్జెట్‌లో తీసిన చక్కని చిత్రాల గురించి ససేమిరా పట్టించుకోరు. అందుకే మనకు ఉత్తమ చిత్రాలు కొరవడుతున్నాయి. ★

వంద పేర్లు

(9వ పేజీ కొరవ)

లలిత జగదాంబ ప్రొడక్షన్స్: అవనిలో అమరి, వి.ఎం.ఆర్. ఫిలిమ్స్: అరచేతిలో వైకుంఠం, అరచేతిలో స్వర్గం, శ్రీదేవి కళా చిత్ర: అంకితం, రత్నాకర మూవీ సర్క్యూట్: అగ్నివర్షం, శ్రీశ్రీ క్రియేషన్స్: అగ్నిపుత్రి, మంజు సినీ క్రియేషన్స్: ఆత్మదీపం, ఎస్.కె. అర్ట్స్ ఆక్రోశం.

ఇతర ఏ భాషల్లోనూ ఇన్ని చిత్రాలు ఒకేనెలలో రిజిస్టర్ అవలేదు. ★

అన్నిరకాల మందులు, బెటరి సరి, ఫ్యాన్సీ వస్తువులు సరసమైన ధరలకు లభించును. విచ్చేయండి!
వివేకా మెడికల్స్
సొగతోట సెంటర్
ట్రంకురోడ్డు-నెల్లూరు
ఫోన్ : 7691

నెల్లూరు జిల్లాజడ్జి కోర్టులో

O. P. No- 355/88

బండి మాధవి, బండి శేఖర్ మైనర్ల తరఫున బండి రామచంద్రారెడ్డి.-పిటీషనర్

Vs.

బండి మధుసూదనరెడ్డి -రెస్పాండెంట్

జనరల్ నోటు

పై నంబరు ఒ. పి. మైనర్లకు వారి ఆస్తికి పిటీషనర్‌ను గార్డియన్‌గా నియమించమని కోరుచూ పిటీషన్ దాఖలు చేసి ఉన్నందుకు ఎవరికైనా ఆక్షేపణలున్న యెడల 5-9-88 తేది పగలు 10గంలకు పై కోర్టులో హాజరై తెలుపుకోవలసింది. లేనియెడల సదరు విషయమై మీ పరోక్షమందు తీర్మానించబడును.

యస్. కె. యూసఫ్
పిటీషనరు అడ్వకేటు.

నెల్లూరు ప్రి॥డి॥ము॥ కోర్టులో

O. S. No. 520 of 1988

Velampalli Meenakshama -Plaintiff

Vs

Peruri Mohan Rao -Defedant.

NOTICE

To,
Peruri Mohan Rao
Kotha Veedhi, S.H.Pet.,
NELLORE

పై నంబరు గల దావాలో ప్రతివాది నోటీసు నిమిత్తము 8-9-88 తేదికి వాయిదా వేయటమైనది. ఆరోజు ఉదయం 10గంలకు పై కోర్టులో స్వయముగా గాని లేక వకీలు ద్వారా గాని హాజరయి మీ ఆక్షేపణలు తెలుపుకోవలయును. లేనిచో మీ పరోక్షమున దావా తీర్మానము చేయబడును.

-జి. ఆదిశేషారెడ్డి
వాది అడ్వకేటు

నెల్లూరుజిల్లా జడ్జికోర్టులో

O. P. No. 354/88

పెళ్ళకూరు సోజారాణి పెళ్ళకూరు సిరిష మైనర్ల తరఫున పౌన్నాం సుశీలమ్మ -పిటీషనరు

Vs

పెళ్ళకూరు వెంకట సుబ్బారెడ్డి -రెస్పాండెంట్స్

జనరల్ నోటీసు

పై నంబరు ఒ. పి. మైనర్లకు వారి ఆస్తికి పిటీషనర్‌ను గార్డియన్‌గా నియమించమని కోరుచూ పిటీషన్ దాఖలు చేసి ఉన్నందుకు ఎవరికైనా ఆక్షేపణలున్న యెడల 5-9-88 తేది పగలు 10గంలకు పై కోర్టులో హాజరై తెలుపుకోవలసింది. లేనియెడల సదరు విషయమై మీ పరోక్షమందు తీర్మానించబడును.

యస్. కె. యూసఫ్
పిటీషనర్ అడ్వకేటు.

జమీన్ రైతు చందా

సంవత్సరం చందా	రూ. 50-00
ఆరు నెలలకు	„ 26-00

విడిప్రతి ఒక్కరూపాయి



నాణ్యతలో పేరుపొందిన
కుమార్ పిస్టన్ పంపులు
వాడి అధ్బుత నీటిని పొందండి!
అథరైజ్డ్ డీలర్లు
మూర్తి ఇంజనీరింగ్ కంపెని
సుబేదారుపేటరోడ్డు-నెల్లూరు
Phone : 5189

గుంటూరు డి॥ము॥ కోర్టులో

O. S. 869/84

I. A. 225/87

Central Bank of India -Petitioner

and

Syed Pakeer Saheb
S/o. Adam Saheb
యలవర్తిపాడు, గుంటూరు డి.యం.సి.
-Respondent

పై నంబరులో పిటీషనరు 1వ రెస్పాండెంటుపై పైనల్ డిక్రి పిటీషను దాఖలు చేయగా 1వ రెస్పాండెంటుకు పేపరు పబ్లికేషను నిమిత్తం 9-9-88 తేదికి వాయిదా వున్నది. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం॥కు హాజరై ఆక్షేపణలు తెలియపర్చుకోవలసినది. అలా హాజరుకానియెడల 1వ రెస్పాండెంటు పరోక్షమందు తీర్మానించబడును.

-ఎన్. రాయన్న పిటీషనరు త॥అడ్వొకేటు

కోవూరు ప్రి॥డి॥ము॥ కోర్టులో

O. P. No. 20/88

గంగపట్నం వెంకయ్య -పిటీషనరు

Vs

Nil —రెస్పాండెంట్లు


జనరల్‌నోటీసు

యిందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా చనిపోయిన సల్మాం త్రిలోకసుందరిదేవికి, నెల్లూరుజిల్లాపరిషత్ నుండి రావలసి వున్న రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ రు. 20,000/-లను తీసుకొనుటకు గాను తనకు సక్సేషను సర్టిఫికేటును యిప్పించమని పిటీషనరు పైపిటీషనును దాఖలుచేసివున్నందున, అందువిషయమై ఆక్షేపణలున్న వారు 5-9-88 తేది వుదయం 10 గం॥లకు పై కోర్టులో హాజరై ఆక్షేపణలు తెల్పుకోవలెను. లేనియెడల ఎక్సుపార్టీగా తీర్మానించబడును.


వాయిదా తేది 5-9-88

ఎస్.ఎల్.వి. రమణారెడ్డి - జి. శేషమ్మ,
పిటీషనరు తరఫు అడ్వకేట్లు.

ENFIELD TV
Once you've seen it, nothing else would do.
Colour & Black & White



AUTHORISED DEALER
Reddy & Reddy
NELLORE Ph. 3666



మాకు మార్గదర్శి, మా అభివృద్ధికి కారకులు

అనపల్లి వెంకురెడ్డిగారు

కోపూరు

17-8-88 తేది అందరిని దుఃఖసాగరమున ముంచి దివికేగినారు.

వారి ఆత్మకు చిరశాంతి కలుగజేయమని భగవంతుని ప్రార్థిస్తూ

అనపల్లి అన్నపూర్ణమ్మ-భార్య; అనపల్లి అశోక్‌కుమార్ రెడ్డి-కుమారుడు; సులోచనమ్మ-కోడలు;
పచ్చిపాల ప్రమీలమ్మ, పల్లంపర్తి ఇందిరమ్మ, వైరు సుజాతమ్మ-కుమార్తెలు
పచ్చిపాల వెంకురెడ్డి, పి. వి. కృష్ణారెడ్డి, BE.,ADE., Electricity-అల్లుళ్ళు

సదాశివ ఏజన్సీస్
వైన్ డిస్ట్రిబ్యూటర్సు. నెల్లూరు.

శ్రీ మురుగన్ ఏజన్సీస్
హోల్‌సేల్ వైన్ మర్చంట్స్. నెల్లూరు.

మల్లికార్జున ఏజన్సీస్
హోల్‌సేల్ వైన్ డిలర్లు
అనంతపూర్

రామలింగేశ్వర ఏజన్సీస్
వైన్ డిస్ట్రిబ్యూటర్స్
అనంతపూర్

మల్లికార్జున ఏజన్సీస్
వైన్ డిస్ట్రిబ్యూటర్సు
బళ్ళారి

ఉత్తరక్రియలు 31-8-88 తేది కోపూరులో వారి స్వగృహమున జరుగును. బంధుమిత్రులు తెలియగోరుతాము.